అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
www.navatelangana.com
ఆదివారం 16-03-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 సంచిక : 24 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి
తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ



వివరాలు 11లో



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వరంగల్
ఆదివారం మార్చి 16, 2025



సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ స్థలంలో
అక్రమ నిర్మాణాల నిలిపివేత
నిర్మాణం చేపడితే కూల్చేస్తామని తహసిల్దార్ హెచ్చరిక..

నవతెలంగాణ-నర్సంపేట

సర్వే నంబర్ 121 లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాన్ని తహసిల్దార్ రాజేష్ నిలుపుదల చేశారు. రాంనగర్ భూపోరాట కమిటీ ఫిర్యాదు మేరకు సందర్శించిన తహసిల్దార్ అక్రమ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేపడతారని తహసిల్దార్ ప్రశ్నించారు. వెంటనే నిలుపుదల చేయాలని పనులను చేపట్టినట్లయితే కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భూ పోరాట కమిటీ బందం తాహసిల్దార్‌కు భూవివాదాన్ని వివరించారు. కమిటీ అధ్యక్షులు మంద ప్రకాష్ ఇంతకు ముందు అధికారులు చేపట్టిన సర్వే నివేదికను తహసిల్దార్‌కు అందజేశారు. నాలుగు ఎకరాల స్థలంలో 1.30 ఎకరం భూమి ఖాళీగా ఉందని ఈ సర్వేలో తేలిందని చెప్పారు. ప్రధాన రహదారి పక్కన 11 స్థలం తో పాటు దాని వెనక ఉండబడిన 20 గుంటల పోరంబోకు భూమి, మరో 20 గుంటలు స్థలం ఉందని తెలిపారు. ఇందులోని కొంత భాగం భూమిని అంబేద్కర్ భవన్‌కు కేటాయించబడిందని గుర్తు చేశారు. ఇటీవల ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. వెంటనే సర్వే చేపట్టి హద్దులను కేటాయించాలని కోరారు. దీనిపై తహసిల్దార్ రాజేష్ స్పందిస్తూ అక్కడే ఉన్న సర్వేయర్ శ్రీనివాస్, గిర్దావర్‌ను వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూపోరాట కమిటీ అధ్యక్షులు మంద ప్రకాష్, వేల్పుగొండ రాజు, గనిపాక సంజీవ, ఈదుల స్వామి, మాదాసి స్వామి,మాదాసి కృష్ణ, బొచ్చు భాస్కర్, మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో ఆత్మన్యూనతాభావం ఉండొద్దు
తహసీల్దార్ టి వెంకటస్వామి
-జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల్లో ఆత్మన్యూనతాభావం ఉండొద్దని తహసీల్దార్ టి వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అధ్యక్షతన శనివారం స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ టి వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆత్మ న్యూనతాభావంతో ఉండరాదని, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, జీవన నైపుణ్యాలపై అవగాహన ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా రిటైర్డ్ గణిత మాస్టారు రమేష్ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పది అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ విద్యార్థి దశ నుంచే బాల బాలికలు జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలని తద్వారా క్రమశిక్షణతో కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల భయం వీడాలి
స్ఫూర్తి కో ఆర్డినేటర్ జి. రమేష్

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలని స్ఫూర్తి కో ఆర్డినేటర్ జి. రమేష్ అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు శనివారం ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్న కొద్దీ విద్యార్థులు ఒక రకమైన ఒత్తిడి ఆందోళనకు గురవడం సహజమని, వాటిని వీడాలన్నారు. ప్రశాంతమైన మనసుతోనే ఏకాగ్రత సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలోని ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, శారద, శాంతిప్రియ, రేవతి పాల్గొన్నారు.

'రైతు భరోసా'
రూ.69.27 కోట్లు పెండింగ్

వ్యవసాయేతర భూములు
7,225 ఎకరాలు
నిధుల విడుదలలో తీవ్ర జాప్యం..
కొత్తగా 7 వేల మంది రైతులకు..
వ్యవసాయేతర భూములపై 'రెవెన్యూ' నిర్ధారణ ఏదీ..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రైతు భరోసా పథకం కింద జిల్లాలో మరో రూ.69.27 కోట్లు నేటికీ రైతులకు ఇవ్వాల్సి వుంది. రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున ఇప్పటి వరకు హన్మకొండ జిల్లాలో 1 లక్షా 12 వేల 239 మంది రైతులకు రూ.84.98 కోట్లను ఇప్పటి వరకు వారి ఖాతాల్లో జమ చేశారు. సుమారు 1 లక్షా 41 వేల 642 ఎకరాల మేరకు నిధులను విడుదల చేయడం జరిగింది. రైతు భరోసా పథకంలో మూడో విడత నిధులు విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాకు మూడు విడుతల్లో నిధులను విడుదల చేసింది. తొలి విడతలో ఎకరాలోపు వ్యవసాయ భూమి వున్న రైతులకు రెండో విడతలో రెండు ఎకరాలలోపు, మూడో విడతలో మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూములున్న రైతులకు నిధులను విడుదల చేశారు. మూడో విడతలో మాత్రం రైతు భరోసా నిధులను ఇప్పటి వరకు రెండు విడతల్లో విడుదల చేశారు. నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరగుతుండడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు పథకంలో వ్యవసాయేతర భూములకు, అవసరం లేని వారికి సైతం లబ్దిచేకూర్చారనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధును రైతు భరోసాగా మార్చింది. నియమ, నిబంధనలలో చేర్పులు, మార్పులు చేసింది. వ్యవసాయేతర భూములకు ఈ పథకం వర్తించకుండా సర్వే చేయించింది. ఫలితంగా హన్మకొండ జిల్లాలోనే సుమారు 5 వేల 600 ఎకరాల నుండి 7 వేల ఎకరాల విస్తీర్ణం వ్యవ సాయేతర భూములుగా గుర్తించినట్లు విశ్వ సనీయంగా తెలిసింది. ఈ భూములపై రెవెన్యూ శాఖ నిర్ధారించడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. ఇదిలావుంటే 3 ఎకరాలలోపు వారికి రైతుభరోసా నిధులను విడుదల చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేయడం విమ ర్శలకు తావి చ్చింది. ఈ జాప్యం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రూ.84.98 కోట్లు విడుదల


జిల్లాలో 2 లక్షల 57 వేల ఎకరాల విస్తీర్ణానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాల్సి వుంది. ఇప్పటి వరకు ఇందులో 1 లక్షా 47 వేల 970 ఎకరాలకు ఇప్పటి వరకు నిధులను రైతులకు జమ చేశారు. ఇప్పటి వరకు రూ.84.98 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వాస్త వానికి జిల్లాలో రైతు భరోసా పథకం కింద రూ.154.23 కోట్లను విడుదల చేయాల్సి వుండగా, ఇప్పటి వరకు రూ.84.98 కోట్లు విడుదల చేయగా, మరో రూ.69.27కోట్లను విడుదల చేయాల్సి వుంది.

కొత్తగా 7 వేల మంది రైతులకు..

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 7 వేల మంది కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన వారికి రైతు భరోసా నిధులను విడుదల చేసింది. దీంతో రైతుల సంఖ్య మరింతగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల నిధులను విడుదల చేసింది.

7వేలకు పైగా వ్యవసాయేతర భూములు

రాష్ట్ర ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా వ్యవసాయేతర భూములను గుర్తించి వాటికి రైతు భరోసా నిధులను నిలిపివేసింది. హన్మకొండ జిల్లాలో సుమారు 7 వేలకుపైగా వ్యవసాయేతర భూము లున్నట్లు నిర్ధారణ కావడంతో ఆ సర్వేనెంబర్లకు సంబంధించి రైతుభరోసా నిధులను నిలిపివేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు రూ.5 వేల నిధులను వారి ఖాతాల్లో జమ చేసిన విషయం విదితమే. ఈ పథకం కింద బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ జిల్లాలో 1 లక్షా 45 వేల 44 మంది రైతులకు రూ.132.13 కోట్ల నిధులను వారి ఖాతాల్లో జమ చేశారు.



వ్యవసాయేతర భూములపై 'రెవెన్యూ' నిర్ధారణ ఏదీ..?

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయేతర భూములపై వ్యవసాయ శాఖాధికారులతో క్షేత్రస్థాయిలో గుర్తించి సర్వే వివరాలను సమర్పించినా నేటికీ రెవెన్యూ అధికారులు ఆ వివరాలను నిర్ధారించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. దీంతో వ్యవ సాయేతర భూములపై మరింత స్పష్టత రావాల్సి వుంది.

నిధుల విడుదలలో తీవ్ర జాప్యం..

హన్మకొండ జిల్లాలో రైతు భరోసా పథకం కింద తొలి విడతలో సుమారు 55 వేల మందికి, రెండో విడతలో 82 వేల మందికి నిధులను వారి ఖాతాల్లో జమ చేశారు. మూడో విడతలో మూడు ఎకరాలలోపు వ్యవసాయ భూములు కలిగిన రైతులకు నిధులను జమ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 3 ఎకరాలలోపు భూములున్న రైతులకు ఇప్పటికే రెండు విడుతలుగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశారు. ఇంకా మరికొంత మంది రైతులకు నిధులను వారి ఖాతాల్లో జమ చేయాల్సి వుంది.

గిర్నిబావి వద్ద కాల్పులు జరగలేదు
సీపీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-వరంగల్



కొమ్మాల జాతర సందర్భంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమం లో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శిం చడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్ల ను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగిందని సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదని కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకో బడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.



సమగ్ర సమాచారంతో బడ్జెట్ రూపకల్పన చేయాలి
మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడ్ తో కలసి 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై అన్ని విభాగాధిప తులతో మేయర్ సమీక్షించారు.ఈసందర్భంగా అదనపు కమిషనర్, అన్ని విభాగాల అధికారులు వివిధ అంశాలలో బల్దియా ఖర్చుపెడుతున్న, కేటాయించినున్న ఆర్థిక అంశాలను మేయర్, కమిషనర్ కు వివరించారు. బడ్జెట్ కు సంబంధించి వివిధ విభాగాల వారు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కమిషనర్ కు సూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీ ఎం హెచ్ ఓ డా.రాజా రెడ్డి, బయలాజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సెక్రటరీ అలీవేలు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, జే ఏ ఒ సరిత, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణలో 'కడియం'

సీఎం రాక వెనుక ఆంతర్యం అదేనా..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మాజీ డిప్యూటీ సిఎం, ప్రస్తుత స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆత్మరక్షణలో పడ్డారా ? అంటే రాజకీయ పరిశీలకులు అవుననే అంటున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి ఎమ్మెల్యేగా గెలిచాక కాంగ్రెస్‌లో 'కడియం' చేరిన విషయం విదితమే. ఈ క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని 'సుప్రీం'ను ఆశ్రయించారు. 'సుప్రీం'లో న్యాయమూర్తులు ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు పడే అవకా శాలు న్నాయన్న సంకేతాలు బహి ర్గతం కావడం గమనార్హం. ఈ క్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో 'కడియం' తన పర్యటనలలో వేగం పెంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొనిపోయే ప్రయత్నం చేయడం ప్రారంభించారు. పాత, కొత్త కాంగ్రెస్ పార్టీ నేతలను సమిష్టిగా పనిచేసేలా కృషి చేయడం ప్రారంభించి తొలి ఏడాదిలో నియోజకవర్గంలో మంజూరు చేసిన సుమారు రూ.800 కోట్లను విడుదల చేయించిన విషయాన్ని గ్రామగ్రామాన ప్రచారం చేయడం ప్రారంభించారు.



సత్తా చాటుతా..

ఉప ఎన్నికలు వచ్చినా సత్తా చాటుతామని గతంలో 'కడియం' ప్రకటించిన విషయం విదితమే. 'కడియం' గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించారని, తొలి ఏడాదిలోనే రూ.800 కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకువచ్చానని 'కడియం' ప్రకటించారు. ఈ మేరకు ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.

నేడు సీఎం రాక

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రానికి ఆదివారం మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారు. రూ.800 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. 50 వేల జనసమీకరణ చేసి సీఎం సభను సక్సెస్ చేయడానికి 'కడియం' అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సభ విజయ వంతం ద్వారా నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వాదించారని ప్రకటించే అవకాశముంది. ఏదేమైనా 'సుప్రీం' న్యాయమూర్తుల వ్యాఖ్యల నేపథ్యంలో ఎత్తుగడలలో భాగంగానే నియోజకవర్గంలో తన ముద్ర బలంగా వుందని బహిర్గతం చేయడానికి ఈ భారీ బహిరంగసభను నియోజకవర్గంలో ఏర్పాటు చేశారన్న ప్రచారం జరుగుతుంది.

ఆత్మరక్షణలో 'కడియం'

రాష్ట్రస్థాయిలో రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన కడియం శ్రీహరి రాజకీయ చతురుడు. అంతటి నేత నేడు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికే సీఎం పర్యటనను పరిమితం చేయడం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గతంలో వరుసగా 9 ఏండ్లపాటు మంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించిన 'కడియం' బిఆర్ఎస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగానూ పనిచేశారు. అలాంటి 'కడియం' సీఎం పర్యటనను కేవలం 'స్టేషన్‌'కే పరిమితం చేయడం, కనీసం జనగామ జిల్లా వరకేనా విస్తరింపచేయకపోవడం చర్చకు దారితీసింది. ఈ క్రమంలో 'సుప్రీం' తీర్పు తనకు ప్రతికూలంగా వస్తే ఉప ఎన్నికల్లో సత్తా చాటడానికే సీఎం రేవంత్‌రెడ్డిని నియోజకవర్గానికి రప్పించి శంకుస్థాపనలు చేయించడానికి రంగం సిద్ధం చేసుకున్నారని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. 'సుప్రీం' న్యాయమూర్తులు పలుమార్లు చేసిన వ్యాఖ్యలతో 'కడియం' ఆత్మరక్షణలో పడ్డారన్న ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సమగ్ర అవగాహన కలిగిన 'కడియం' సీఎం పర్యటనను కేవలం తన నియోజకవర్గానికి మాత్రమే పరిమితం చేసుకోవడం వెనుక ఉప ఎన్నికల ప్రమాదం 'కడియం'ను వెంటాడుతున్నట్లు కనిపిస్తుందని పలువురు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

నవతెలంగాణ-పర్వతగిరి

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ (ఏఐ) టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి అన్నారు. గోపనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు గోపనపల్లి ఉన్నత పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌లో ఏర్పాటు చేయబడిన ఏఐ టెక్నాలజీ తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో ఏఐ టెక్నాలజీ అనేది ఒక విప్లవమని అభివృద్ధి చెందిన దేశాలన్నీ ఏఐ టెక్నాలజీని వినియోగిస్తూ అభివృద్ధిలో ముందుకు పోతున్నాయని, ఈ తరుణంలో టెక్నాలజీని గోపనపల్లి పాఠశాల విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. జిల్లావ్యాప్తంగా 11పాఠశాలల్లో ఈ తరగతులు ప్రారంభమయ్యాయని, పర్వతగిరి మండలంలో గోపనపల్లి ప్రాథమిక పాఠశాల ఎంపిక అయినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ. భిక్షపతి, గోపనపల్లి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తమరావు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శేషమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహిళ హక్కుల సాధన వేదికగా ఐద్వా

- సమాన హక్కులు కల్పించడంలో ప్రభుత్వాల విఫలం
- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



మహిళ హక్కుల సాధనకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఒక వేదికల పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. శనివారం 36వ డివిజన్ ఏసిరెడ్డి నగర్‌లో ఎండీ జరీనా అధ్యక్షతన ఐద్వా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల హాజరై జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళల ఆర్థిక రాజకీయ సామాజిక సాంఘిక సమస్యలపై ఐద్వా పోరాడుతుందన్నారు. 1981లో ఏర్పడిన ఐద్వా గత 44 సంవత్సరాలుగా మహిళల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళ సాధికారత జపం చేస్తూనే మరోవైపు సనాతన సాంప్రదాయం అంటూ మహిళల్ని అణిచివేస్తుందని మండిపడ్డారు. మహిళలకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాబోయే కాలంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉచిత విద్య వైద్యం అందించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న గ్యాస్ సబ్సిడీ పథకాన్ని, ప్రతి మహిళకు నెలకు రూ.2500 గృహలక్ష్మీ పథకం ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవాని, బంగారు స్వరూప, రాజేశ్వరి, రాధిక, పరమేశ్వరీ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల జాతరలో ప్రత్యేకతగా సీపీఐ(ఎం) ప్రభబండ్లు

నవతెలంగాణ-నర్సంపేట



కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరలో సీపీఐ(ఎం) ప్రభ బండ్లు ప్రత్యేకతను చాటాయి..శనివారం మండలంలోని ఇటుకాలపెల్లి, లక్నెపెల్లి, తొగర్రాయి, నాచినపెల్లి గ్రామాల నుంచి సీపీఐ(ఎం) ప్రభ బండ్లు ఈ జాతరలో పెద్ద సంఖ్యలో కన్పించాయి. ఎర్ర జెండాలతో అలంకరించి అమరుల ఫొటోలు అమర్చిన ప్రభ బండ్లు, కార్యకర్తల డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణీయంగా మారి సందర్శికులను ఆలోచింపజేశాయి. ప్రభ బండ్లను అలకంరించుకొని ఊరేగింపుగా గ్రామాల నుంచి గిర్నిబావి సెంటర్‌కు చేరుకొన్నారు. కళాకారులు గజ్జలు కట్టి డప్పుల వాయిద్యాలతో అమరవీరులు, త్యాగజీవులను స్మరించే పాటలు, కోలాటాల ప్రదర్శనలు జాతరలో మ్రారుమోగి ప్రత్యేకతను చాటుకొన్నాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, ఇటికాలపెల్లి, లక్నెపెల్లి, నాచినపెల్లి, తొగర్రాయి గ్రామాల సీపీఐ(ఎం) నాయకులు ఎస్కే అన్వర్, మాంకాల శ్రీనివాస్, బస్కె మొగిళి, మూడు సుక్య పెండ్యాల సారయ్య, మల్లారెడ్డి, లక్నెపెల్లి నుంచి కత్తి కట్టయ్య, సూరయ్య వెంకన్న, మలహల్‌రావు, పుచ్చకాయల కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

లాఠీచార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి : పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట



కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రభ బండ్లను అడ్డుకొని కార్యకర్తలపై లాఠీచార్జ్ చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గిర్నిబావి సెంటర్‌లోని ప్రధాన రహదారిపై లాఠీచార్జ్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్డుపై భైటాయించి నిరసన తెలిపారు. ఈ నిరసన వద్దకు పెద్ది చేరుకొని అక్కడ ఉన్న పోలీసు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను పోలీసులు నెత్తిన పెట్టుకొని మోస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ ప్రభ బండ్లు జాతరకు వెళ్లకుండా అడ్డుకొన్నారన్నారు. 11గంటల వరకు బీఆర్ఎస్ ప్రభ బండ్లను పంపిస్తామని పోలీసులు చెప్పి మాటతప్పారన్నారు. పోలీసులు అనుమతి కోసం ఎదురు చూసిన కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్యని విమర్శించారు. కొద్ది నెలలుగా పోలీసు అధికారుల చర్యలు, దాష్టీకాలు, దాడులుపై పోలీసు కమిషనర్‌కు లేఖలు రాసినా పట్టింపు లేదన్నారు. పోలీసులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే బీఆర్ఎస్ శ్రేణులు ప్రభ బండ్లతో ఎదురు చూశారని తెలిపారు. జాతరకు వెళ్తున్న భక్తులపై పోలీసులు దాడిచేయడం, ఏక్47సహా ఇతర ఆయుధాలను లోడ్ చేసుకొని భయభ్రాంతులకు గురిచేయడం శోచనీయమన్నారు. గత పదేండ్లలో ఎన్నడూ లేని నిర్బంధాలు కొనసాగుతూ శాంతి భద్రతలు అదుపుతప్పాయన్నారు. ఘటనపై ఎమ్మెల్యే, పోలీసు అధికారులు బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

IN THE COURT OF HON'BLE
1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S. NO. 936 OF 2021
Between:
Malladi Thirupathi Reddy ...Plaintiff
AND
Smt. Solthi Saritha ...Defendant
To:
Smt. Solthi Saritha, W/o Gadepally Srinivas, Aged 42 years, Occ: House Hold, R/o Bollikunta Village, Fort Warangal Mandal, Warangal District (Sole Defendant)
Take notice that the plaintiff herein filed the above suit, against you for grant of permanent injunction. Earlier notices sent to you were not served on you, and returned as un-served, so the above suit is posted to 25-03-2025 for your appearance in the above Hon'ble court. So be present either personally or through an advocate on the above date at 10.30 AM., failing which the matter will be determined in your absence by way of ex-parte.
(BY ORDER OF THE COURT)
SRI K.NARSIMHA RAO, B.A.,LL.M.,I.R.P.M.
K.INDIRA.N.RAO, M.A.,LL.M.,
ADVOCATES - HANAMKONDA
Cell No. 9849138909

IN THE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE :: AT:HANAMKONDA
I.A. NO. OF 2025
IN
O.S. NO.811 OF 2022
Between:
Kolluru Nirmala & another ...Petitioners/Plaintiffs
AND
1. Kurma Srilatha Devi and others ....Respondents/Defendants
NOTICE
To,
1. Kurma Srilatha Devi, W/o. Late Shankaraiah, aged:50 years, Occ: Housewife,R/o. H.no:-10-3-40, Ravindranagar colony, Mohd Khasim Basthi Bellampalli (Def no.1)
2. Kurma Pravalika, D/o. Kurma Narayana, aged:39 years, Occ: Housewife, R/o.H.no:-10-3-40, Ravindranagar colony, Mohd Khasim Basthi Bellampalli (Def.No.5)
Whereas the above named petitioners filed the above O.S. against you both and others.
Though several times notices were sent to your address, they were returned as unserved as you both have evaded the service of notice. Therefore, you are hereby summoned to appear before the aforementioned court either in person or through a pleader on 01.04.2025 at 10.30 forenoon to show cause against the application, failing which, the matter will be heard and decided exparte.
//BY ORDER OF THE COURT//
(Kothapeta Natraj)
Advocate for the Petitioners,,
R/o. R/o. 2-5-397/1, SV colony, Court back side, Adalath, Balasamudram, Hanamkonda-506001.
Cell.No. 9849500792.

కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బురా సారంగపాణి గౌడ్‌లను వారి ఇళ్లకు వెళ్లి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లయాదవ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, హసన్‌పర్తి మండల మహేందర్ రెడ్డి, ఉదయ రెడ్డి, మార్కరాజు, అల్లం సన్నీ, మదన్ గౌడ్, శౌర్యం చరణ్, పెండ్యాల వీనస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణచట్టంపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.కవిత తెలిపారు. శనివారం హనుమకొండ కాకతీయ గవర్నమెంట్ కాలేజీలో నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు రాజా రెడ్డి అధ్యక్షతన పొలిటికల్ సైన్స్‌ఆధ్వర్యంలో జరిగింది. రాజనీతి శాస్త్ర ఆధ్వర్యంలో వినియోగదారుని హక్కుల అవగాహనపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ బి. కవిత , డాక్టర్ కె, శ్రీదేవి డాక్టర్ బి.రాజేందర్‌లు వినియోగదారుని హక్కుల గురుంచి అందరికి అవగాహనఉండాలన్నారు. అనంతరం క్విజ్ పోటీల్లో విజేతలకు నెహ్రూయువ కేంద్రపూర్వపు వాలంటరీ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మండ రాజేష్, అధ్యాపకుల చేతుల మీదుగా మొదటి బహుమతి వి.శివ, బృందానికి, రెండవ బహుమతి రవికుమార్, అక్షిత బృందానికి ప్రధానం చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు చల్లా పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీధర్ శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న పరకాల మాజీఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం హాస్పిటల్‌కు వెళ్లి శ్రీధర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ పరామర్శలో బీఆర్ఎస్ దామెర మండల మాజీ వైస్ఎంపీపీ జాకీర్ అలీ ఉన్నారు.

నూతన గృహప్రవేశంలో చైర్మన్ జంగా

నవతెలంగాణ-ఎవోస్ కాలనీ



వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండల్ 45వ డివిజన్ తరాలపల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నన్నపోయిన యాదగిరి యాదవ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, దర్గా సొసైటీ మాజీ చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ్‌రెడ్డి, గ్రామ పార్టీఅధ్యక్షుడు ఎండి.బషీర్, 45వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల సంతోష్, జైరుపోతుల కృష్ణంరాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వారి వెంట దుబ్బాక మోహన్‌గౌడ్, దేవోజి రాజశేఖర్ , జవాజి కట్టమలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మానుపాటి రాజు, నాయకులు మాచర్ల కృష్ణమూర్తి గౌడ్, విశ్వనాథం గౌడ్, ఆరూరి డేవిడ్, ఆరూరి శ్రీనివాస్ , ఎస్వాదం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలంలో జరిగింది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొనేటి నాగశివ శుక్రవారం ద్విచక్ర వాహనంపై ములుగు నుంచి హనుమకొండ వైపు వెళ్తుండగా కటాక్షపూర్‌శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనగా తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బందితో చేరుకొని క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించడం జరిగింది. శుక్రవారంరాత్రి ఎంజీఎంలో చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు కొత్తపల్లికి తీసుకువెళ్లారు.శనివారం తెల్లవారుజామున నాగశివ మృతి చెందినట్లు ఆయన సతీమణి కొనేటి శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

వర్గీకరణపై స్పష్టత లేనిపక్షంలో సభను జరగనిచ్చేది లేదు : ఎంఎస్‌పీ

నవతెలంగాణ-ధర్మసాగర్



వర్గీకరణ పై స్పష్టత లేకపోతే సభను జరగనిచ్చేది లేదని, మాదిగల సహనాన్ని పరీక్షిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, సీఎంపై మాదిగలు మరో పోరాటం తప్పదని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాసన్ అసహనాన్ని వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్‌మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకోగా తెలుగుదేశం పార్టీ తరఫున మద్దతు తెలియజేశారు. ఈ దీక్షను ఉద్దేశించి బైరపాక ప్రభాకర్‌మాదిగ, టీడీపీ నియో జకవర్గ నాయకులు, వరంగల్ పార్లమెంట్ నాయకులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎంమాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఉద్యోగ నియామక ఫలితాలను నిలిపివేసి, ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలిపారు. వర్గీకరణతో కూడిన నియామకాలను చేపట్టి మాదిగల న్యాయం చేయాలని, లేనిపక్షంలో నేడు ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరుగు సభకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కట్లు తప్ప వాని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదాసి అబ్రహం, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, మాదిగ జర్నలిస్టు ఫోరం సంఘ నాయకులు ఇసంపల్లి రమేష్, కొట్టె లెనిన్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ,విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబుమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, సంద్ర సందీప్ కన్యాపోగుల నితిన్ కుమార్, నక్క రమేష్ మాదిగ, గంగారపు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పదిలో ప్రతిభను కనబరచాలి

నవతెలంగాణ-పాలకుర్తి



పదవ తరగతి విద్యార్థులు 10 పరీక్షల్లో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సూచించారు. శనివారం పాలకుర్తిల గల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తో కలిసి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా గంటా రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకులాల్లో చదివే 668 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు, పెన్నులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి హెచ్ఎం పాయం శోభరాణి, ఉపాధ్యా యులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, తమ్మి మధు, అన్న వజ్జుల నరసింహమూర్తి, బైకాని వెంకటయ్య కూటికంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వినియోగదారుల దినోత్సవంపై అదనపుకలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-సుబేదారి



ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం హనుమకొండ అదనపు కలెక్టర్ ఎ. వెంకటరెడ్డి, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన, మార్పు గురించి చర్చించారు. ఈ స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన, మార్పు అనేది పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం మాత్రమే కాదు, ఈ పరివర్తన నిరంతరాయ అభివృద్ధి సాధించడానికి అవసరమైన జీవన విధానాలను, వినియోగ విధానాలను మార్చుకొని ప్రకృతిలో నిరంతరాయంగా అభివృద్ధి సాధించే విధంగా, సమ్మిళితంగా అందరికీ సమానంగా ఉండేలా చూడాలని వక్తలు అన్నారు. ఇది వాతావరణ చర్య, సామాజిక న్యాయం కలిసి ఉండాలనే ఆలోచనపై దృష్టి పెడుతుందని కమిటి సభ్యులందరు తెలియజేసారు. సమావేశీవశ్రీనకు కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్ రతన్ సింగ్, సభ్యులందరు, అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, డిసిఎస్‌ఓ డి.కొమరయ్య, ఎండి.ఇస్మాయిల్, రంజిత్ రెడ్డి, శ్రీఫని, ఐలయ్య, ఎం.శ్రీనివాస్, పి. రోజారాణి, ఎం.సదానందం, డిసిఎస్‌ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



నవతెలంగాణ-సుబేదారి

పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పరకాల నియోజకవర్గపరిధిలోని కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాలడెయిరీల ఏర్పాటు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, వివిధశాఖల అధికారులతో సమీక్షా సమా వేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్‌టైల్ పార్క్, పాల డెయిరీకి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణఅభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు. టెక్స్‌టైల్ పార్క్, పాలడెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.

ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీలు పాడిరంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండురోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాలపై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

డెయిరీల ఏర్పాటుకు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధరకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్ 4న దామెర మండలానికి రాష్ట్ర ఐటీశాఖ మంత్రిశ్రీధర్‌బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్నతరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపుగా 3500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4న నిర్వహించే జాబ్ మేళాకు 50 సంస్థలు, కంపెనీలు వస్తున్నాయని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారు రక్షణ చట్టంపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-నయీంనగర్



వినియోగదారుల రక్షణచట్టంపై అందరు అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే, అన్నారు. శనివారం మధ్యాహ్నం హన్మకొండలోని ఎక్సైజ్‌కాలనీలోని సఖిసెంటర్‌లో జిల్లా వినియోగదారుల సలహాసంఘం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా మహిళలకు ఏర్పాటుచేసిన వినియోగదారుల చైతన్యసదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మార్చి15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల రక్షణ చట్టం గురించి వివిధ రకాలుగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. వస్తువులు నాణ్యత లేకపోయినా, కల్తీ జరిగి నష్టపోయినఎడల, డబ్బు చెల్లించి పొందే సేవల్లో లోపాలున్నా, వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ద్వారా నష్టపరిహారం పొందే అవకాశం ఉందని, వినియోగదారుల రక్షణ చట్టాన్ని అమలు చేయడాని కి మూడంచెల న్యాయ వ్యవస్థ దేశంలో పనిచేస్తుం దని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ వినియోగదారులు నష్టపోయినప్పుడు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1915కి ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందవచ్చునని, వాట్సాప్ నెంబర్ 8800001915 వాట్సప్ మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. భారతీయ ప్రమాణాల సంస్థ, బిఎస్ఐ- కేర్‌యాప్ డౌన్లోడ్ చేసుకొని ఐఎస్ఐ మార్క్ కలిగినవస్తువుల వివరాలు తెలుసుకోవ దానికి అవకాశం ఉందని, నకిలీలను గుర్తుపట్టే అవకాశం ఉందన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా దక్షిణాది రాష్ట్రాలలో వినియోగదారుల చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఇంటికి సంబంధించి ఎక్కువ కొనుగోలు లావాదేవీ లను చేస్తున్నారని, కుటుంబ అవసరాలకు, వ్యక్తిగత అవసరాలకు ఆన్లైన్ మార్కెటింగ్, టెలిమార్కెటింగ్ పై ఆధారపడుతున్నారని, దానితో వస్తువుల నాణ్యత, ధర విషయంలో డిస్కౌంట్లు ఆకర్షణీయమైన బహుమతులపేరుతో సరైన నాణ్యమైన వస్తువులు గుర్తించ లేకపోతున్నార ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వినియోగదారుల పరిరక్షణ సమితి అధ్యక్షులు కే దామోదర్, సెక్రటరీ యుగేందర్, హన్మకొండ సిడిపిఓ విశ్వజ, సర్వోదయ సంస్థ నుండి ఇందిరా, రవీందర్, వనిత, చేరాలు, సఖి సెంటర్ అడ్మిన్ హైమావతి, శ్రీదేవి, విజయలక్ష్మి, సునీత,భారతి,అనూష, ఐసిడిఎస్ సూపర్వైజర్స్‌రమ, రాజ్యలక్ష్మి, సృజన, హనుమకొండ మండల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి

- **ఎంఈఎఫ్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఆగస్టు 1న తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలుచేసి మాదిగలకు న్యాయం చేస్తామని అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేస్తామని మాదిగల నమ్మించి ఇప్పుడు మాట మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ అన్నారు. శనివారం ఏకశిల పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 7వ రోజుకు చేరింది ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్‌మాదిగ అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుమ్మరి రాజయ్యమాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న 30ఏళ్ల పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో విజయం సాధించిందని ఈ విజయం మాదిగలది మాదిగ అమరవీరులది మరియు నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగకు మాత్రమే ఈ విజయం వర్తిస్తుందని ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కనుక తప్పని పరిస్థితులలోవర్గీకరణ అమలు చేస్తుందని అంతేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే మాదిగ జాతి ఇన్ని సంవత్సరాలు మోసపోయిందని మాదిగలంతా మరిచిపోలేదని అన్నారు.

ఈ దేశంలో ఎస్సీ వర్గీకరణ మీద చాలా కమిషన్లు వేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆ కమిషన్లలో వర్గీకరణ అమలు చేయాలని నివేదిక ఉన్నా కూడా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో మల్లికార్జున్ కార్గే మొదలుకొని రేవంత్ రెడ్డి వరకు అయిష్టంగానే వర్గీకరణ చేయడానికి సిద్ధమయ్యారని వారికి వర్గీకరణ చెయ్యడం ఇష్టం లేదు కాబట్టే మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో వాటా ఇవ్వకుండా రిజర్వేషన్లలో 2శాతం వాటా తగ్గించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, మాదిగఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తూరి ప్రభాకర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కార్యదర్శులు తిప్పారపు మల్లేష్ మాదిగ, మంద స్వరాజ్ మాదిగ , జూపాక రాజు మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులు ఇనిగల రాజు మాదిగ , ఇనిగాల సతీష్ మాదిగ , సిద్దెంకి రాజు మాదిగ , తదితరులు పాల్గొన్నారు.

దామెర : ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగం నియామకాలు చేపట్టాలని దామెర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ అన్నారు. దామెర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో 5వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాలతో దీక్షను చేపడుతున్నామని ఎస్సీలను ఏబీసీ గ్రూపుగా కాకుండా ఏబిసిడి గ్రూపులుగా విభజించి అన్ని ఉప కులాలకు న్యాయం చేయాలని లేనిచో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ గ్రామ అధ్యక్షుడు మైపాల్ మాదిగ, గోవిందు హరి మాదిగ, రతన్ మాదిగ, ఎడ్ల రాజు మాదిగ, దేవేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య దశలోని మేధాసామర్థ్యం మెండు : ఎంఈవో

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రాథమిక విద్యా దశలోనే విద్యార్థులకు తగిన మేధా సామర్థ్యం మెరుగుపడుతుందని మండల విద్యాశాఖ అధికారి రాంధాన్ శనివారం మండలంలోని దేవునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు వారి అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు కంప్యూటర్ల సాయంతో కృత్రిమ మేధా అనే సాంకేతికత ద్వారా పాఠాలు బోధించే కార్యక్రమాన్ని మండల విద్యాధికారి డాక్టర్ రాంధాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కత్రిమ మేధా పాఠ్యాంశాలను తెలుగు ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో అభ్యసన సామర్థ్యాలను సాధించడంలో వెనుకబాటులో ఉన్న విద్యార్థులకు కత్రిమ మేధ ద్వారా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయినిచే బోధన చేస్తారనీ అన్నారు.ప్రాథమిక దశలోనే విద్యార్థికి దృశ్యశ్రవణ జ్ఞానం చేకూరి వారి సామర్థ్యాలు మెరుగుపడతాయి అన్నారు .విశిష్ట అతిథి ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు కత్రిమ మేధా సాంకేతికతతో వర్చువల్ రియాల్టీ విధానంలో బోధన జరుగుతుందనీ, దీంతో ఎవరైనా విద్యార్థులు అభ్యసనలో వెనుకబడిన వారికి వీటి ద్వారా సామర్థ్యాలు మెరుగుపడతాయి తెలిపారు.దీని ద్వారా విద్యార్థి ఎంత మేరకు అర్థం చేసుకున్నాడ అనేది సాఫ్ట్వేర్ గుర్తించి అర్థం కాని వారికి మరికొంత మెరుగ్గా బోధన చేస్తుందనీ వివరించారు. విద్యార్థుల పురోగతిని కూడా మదింపు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సునంద ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ,విషయ నిపుణులు మల్లికార్జున్, ఉన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీకి నిధులు కేటాయించాలి

- **జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య**

నవతెలంగాణ-నయీంనగర్



కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే గొర్ల కాపరులు అందరికీ రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన మాటనుఅమలు చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం హనుమకొండజిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టబోయే బడ్జెట్లో గొర్రెల పంపిణీ కోసం నిధులు కేటాయించి రూ.2 లక్షలు నగదు బదిలీ అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్ల పంపిణీ చేస్తామని సగం మందికి అందించి మరో సగం మంది నుండి డీడీలు కట్టించుకుని విస్మరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో గొర్ల కావాలా అభివృద్ధి కోసం కేటాయించి గొల్ల కురుమల కుటుంబాలు ఆదుకోవాలని, గొర్రెలు చనిపోతే ఇన్సూరెన్స్ ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్ల కాపర్లకి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, 50ఏళ్ల దాటిన గొల్ల కురుమలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, గొర్ల మేత కోసం ప్రతి గ్రామంలో 20 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పంట చేలను సందర్శించిన అధికారులు

'నవతెలంగాణ'కు స్పందన

నవతెలంగాణ-దామెర



నవతెలంగాణ పత్రికలో నేడు ప్రచురించిన,ఎండుతున్న పంటల తో రై తుల్లో ఆందోళన, అనే స్టోరీకి స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి వారి సూచన మేరకు మండలంలోని మండల వ్యవసాయ అధికారి రాకేష్, ఏఈఓ రామకృష్ణ దామెర గ్రామ రైతు మందుర్తి లింగయ్య వ్యవసాయ క్షేత్రాన్ని పరి శీలించి బావులలో నీరు లేక మొక్కజొన్న పంట ఎండుచున్నట్లు వారు నిర్ధా రించారు. రైతు లింగయ్యకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించినట్లుతెలిపారు. ఈవార్తపై మండలంలోని రైతులుసైతం భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని చర్చించుకోవడం కోసమెరుపు.

సీఎం బహిరంగ సభకు తరలిరండి

- **టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బొజ్జ సమ్మయ్య**

నవతెలంగాణ-వేలేరు



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 16న నిర్వహించనున్న సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బొజ్జ సమ్మయ్య యాదవ్ పిలుపినిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషిమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాకంతక పాలనను కొనసాగించి తెలంగాణాను విధ్వంసం చేసిందన్నారు. ఇదిగమనించిన ప్రజలు ప్రజాస్వామ్య పాలనను కొనసాగించే సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రబుత్వాన్ని గెలిపించారని, వారికి అనుకూలంగా రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతుందని అతన్ని పాలనపై ప్రజలు నీరాజనాలు వెదజల్లుతున్నారని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అన్ని శాఖల నాయకులు, మహిళలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పాల్గొని సభని విజయవంతం చేయాలని కోరారు.

నిరుద్యోగ బీసీ యువతకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని నిరుద్యోగ బీసీ యువతకు తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార సంస్థ లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా ఉచిత శిక్షణ అందించనున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జి.రాంరెడ్డి తెలిపారు. హైదరాబాద్ హకీంపేట్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉచిత డ్రైవింగ్ కోర్సులో హెవీమోటారు వాహనం, తేలికపాటి మోటారు వాహనం శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. డ్రైవింగ్ శిక్షణ కాలం వ్యవధి 38రోజులు ఉంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుంది. అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం అందించబడుతుంది. 18 నుండి 45 ఏళ్లకలిగి 8వ తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, కులం, ఆదాయం ధృవీకరణ పత్రం, మూడు పాస్‌పోర్ట్ ఫోటోలు ఉండాలన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగులు వెనుకబడిన తరగతుల యువత, ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవలసినదిగా వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య బట్టు కోరారు. ఆసక్తికలిగిన నిరుద్యోగ బీసీ యువతి యువకులకు అభ్యర్థులు దరఖాస్తు, పత్రాలను హనుమకొండ కలెక్టరేట్ జిల్లా బిసి అభివద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 31లోపు అందించాలని కోరారు.

కొలోరెక్టేల్ క్యాన్సర్‌పై అవగాహన మాసం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కూరపాటి మల్టీస్పెషల్టీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కొలోరెక్టర్ క్యాన్సర్ అవగాహన మార్చ్‌లో భాగంగా క్యాన్సర్ పెద్ద పేగుకు సంబంధించిన ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కూరపాటి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ కూరపాటి రాధికరమేష్, ఎం.రోహిణి, డాక్టర్ సుధాకర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత జీవనవిధానంలో పెద్ద పేగుక్యాన్సర్ అనే మహమ్మారి వ్యాప్తి చెందిందని మలంలో రక్తం పడటాన్ని సాధారణ ఫైల్స్‌గా భావించి నాటు వైద్యంలో సలహాలు తీసుకోవడం లేటుగా గుర్తించడం వయస్సు పైబడిన వారిలో ఎక్కువగా గుర్తించడం వలన క్యాన్సర్ బారిన పడవలసి వస్తుందన్నారు. మలంలో రక్తం పడటాన్ని దశలోనే గుర్తించే డాక్టర్ సలహాలు సూచనలు పొందటం వలన క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు అన్నారు. డాక్టర్ ఎం రోహిణి మాట్లాడుతూ స్త్రీలలో కూడా ఇటువంటి ఇబ్బందులు కలగకుండా డాక్టర్ సలహాలు తీసుకోవడం వల్ల వ్యాధి బారిన పడవలసి వస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డాక్టర్ సుధాకర్, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE IVth ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

I.A.NO. 85/25

IN

O.S.NO. 1308/22

Between:

Ch. Mohan Rao ...Plaintiff

AND

V. Sharadhabai and another ...Defendants

NOTICE

The above suit is posted on **08-04-2025** for the appearance of Defendant No.2 Ch. Yakaiah, S/o. Papaiah, 47 years, Occ : Junior Assistant, working in the office of Executive Engineer, I.B. Division, Nakkalagutta, Hanumakonda, The Defendant No.2 shall appear before this Honourable court on **08-04-2025 at 10.30 A.M.,** directly or through an Advocate otherwise the above suit will be decided on his absense.

(BY COURT ORDER)

K. VIJAYA BHASKAR RAO
ADVOCATE
WARANGAL

ఒంటి పూట బడులు ప్రారంభం

యథావిధిగా మధ్యాహ్న భోజనం

నవ తెలంగాణ మల్హర్‌రావు



వేసవి కాలం పైగా.. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దష్ట్యా ఒంటి పూట బడులు నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శనివారం ఒంటిపూట బడులు ప్రారంబమైయ్యాయి. ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు కొనసాగనున్నట్లుగా,పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్న పాఠశాలల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు కొనసాగనున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు.తరగతులు పూర్తయిన తరువాత మధ్యాహ్న భోజనం అందించి విద్యా ర్థులను ఇంటికి పంపాలని ఉన్నతాధికారులు సూచించారు.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ గోవిందరావుపేట



శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆదివారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో వెంకటకష్ణ మాట్లాడుతూ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ హాజరయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

నవతెలంగాణ-కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో శనివారం ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి 26 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థలో చేరుతున్న మీరందరూ క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేయాలని కోరారు. సంస్థలో యువ శక్తి పెరుగుతుందని రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కషిచేయాలని కోరారు. సంస్థలో చేరిన మొదటి రోజే ఒక నిర్దేశితమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకై పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి, సుఖ సంతోషాలతో జీవించాలని సూచించారు సూచించారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి పర్సనల్ మేనేజర్, గుండు రాజు డివైపిఎం గారు, శ్రావణ్ కుమార్ సీనియర్ పిఓ పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.శనివారం భూపాలపల్లి మండలం, గుర్రంపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రేరరణ కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతకం చేసిన ప్రేరరణ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరిక్షలంటే బయపడొద్దని, బాగా వ్రాయాలని మనో ధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా విద్యార్థులను సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధో శక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. సబ్జెక్టులల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరిక్షలంటే బయపడొద్దని వత్తిడిని జయించాలని అపుడే విజయం వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంఈఓ లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రాల ద్వారా మాతాశిశు సంరక్షణ

సూపర్వైజర్ రమాదేవి

నవతెలంగాణ-రేగొండ

అంగన్వాడి కేంద్రాల ద్వారా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మత శిశు సంరక్షణ చేపట్టడం జరుగుతుందని ఐసిడిఎస్ జగ్గయ్యపేట సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. శనివారం గోరుకొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ రుద్రారపు ప్రియాంక ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలకు, మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకునే మహిళలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, గ్రామంలోని ప్రతి లబ్ధిదారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా స్వప్న, గ్రామస్తులు రజిత,శిరీష, వర్షిత, శ్రావ్య, స్వప్న కిశోర బాలికలు ప్రియాంక,బేబీ, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి పరామర్శ

నవ తెలంగాణ మల్హర్‌రావు (కాటారం)

కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బొమ్మన వీరారెడ్డి తల్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శనివారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్,కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,మతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రగడ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిన మల్లయ్య యాదవ్, జక్కిరెడ్డి,ఇప్పలపల్లి మాజీ ఉప సర్పంచ్ శనిగల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఏఐ విద్యాబోధన విద్యార్థులకు దోహదం

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రాథమిక పాఠశాలల విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యా బోధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట ఎంపీపీఎస్ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యాబోధన కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యా బోధన కార్యక్రమం నిర్వహణపై ఈ నెల 11న రాష్ట్రస్థాయిలో ఒక రోజు క్వాలిటీ కోఆర్డినేటర్స్ మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మెరుగైన సామర్థ్యాలు అనగా చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రక్రియలలో మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడంలో భాగంగా కతమ మేధతో విద్యా బోధన ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడినట్లు తెలిపారు. 3, 4 మరియు 5వ తరగతులు అభ్యసిస్తున్న విద్యార్థులకు భాష, గణితంపై కృత్రిమ మేధ ఏఐ ద్వారా పాఠాలు బోధిస్తారని సూచించారు.ఈ తరహా బోధన ద్వారా విద్యార్థి స్థాయిని పరీక్షించి వారి స్థాయికి అనుగుణంగా సులభతరం నుండి కఠినతరం వరకు విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా బోధన విద్యార్థులలో విషయం పట్ల అవగాహన మరియు ఆసక్తిని పెంపొందిస్తుందని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఏఐతో మదింపు చేయడంతో పాటు వారి పురోగతిని పరిశీలించి నివేదిక రూపొందిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా వేగాన్ని, కచ్చితత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించవచ్చని సూచించారు.అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అలాంటి విద్యార్థులు ఆసక్తితో స్వతహాగా నేర్చుకునే విధంగా ఈ బోధన జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యను గుర్తించి సామర్థ్యాల పెంపునకు ఎలా సాధన చేయాలో ఏఐ కార్యక్రమం తోడ్పడుతుందని, మండలంలోని గుర్రంపేట ప్రాథమిక పాఠశాల, కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏఐతో విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధతో బోధన కార్యక్రమాన్ని ప్రారంభించి ఏఐతో బోధన విద్యార్థులు పూర్తి అవగాహనను పెంపొందించుకునే అభ్యసన ఫలితాలు, వెనుకబడిన విద్యార్థులలో వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి, అర్థవంతంగా విషయ బోధన చేపట్టడానికి ఏఐ విద్యాబోధనలో ఎంతగానో సహకరిస్తుందని వివరించారని తెలిపారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఏఐతో బోధన కార్యక్రమ అమలుకు ప్రస్తుతం గుర్రంపేట, చింతకాని పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి తద్వారా ఎక్కువ పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలుకు సన్నాహం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఏఐ క్వాలిటీ కో ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చని అడవిలో అగ్గి చిచ్చు..

అగ్నికి ఆహుతి అవుతున్న అడవితల్లి బాధ్యులు ఎవరు ?

బంబేలెతున్న ఏజెన్సీ వాసులు

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం అడవులు దట్టమైన అడవులకు ప్రతిరూపం. ఈ అభయారణ్యంలో ఎర్రగడి మంటలతో విలువైన పచ్చని మొక్కలు, ఇప్పుడిప్పుడే ఎదిగే చెట్లు, మంటలకు ఖాళీ బూడిదవుతున్నాయి. వేసవి ప్రారంభం అయిందంటే చాలు అడవుల్లో ఎటువైపు నుండి మంటలు మడుతాయో, వీచే గాలులకు మంటలు వ్యాపించుకుంటూ గ్రామాల్లోకి వస్తాయోనని అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి గిరిజనులు, స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తుంటారు. ఫిబ్రవరి 25న బంధాల ఏజెన్సీలోని పోచ్చాపూర్ ఏజెన్సీలో అల్లం మంగయ్య కు సంబంధించిన రెండు ఎకరాల మామిడి తోట ఖాళీ బూడిదయింది. అంతకుముందు ఒడ్డుగూడెంలో చేల చిన్న ఎర్రయ్య ఆదివాసి రైతుకు సంబంధించిన ఐదు ఎకరాల మామిడి తోట కాలీ దగ్ధమైపోయింది. గతంలో ఐదు ఆరు సంవత్సరాల క్రితం నాంపల్లి పంజరం ఒక ఇల్లు కాలిపోయింది. ఇలా మండలంలోని ఆదివాసి గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురై నాన్న ఇబ్బందులు పడుతున్నారు. బంధాల గ్రామంలో కూడా గతంలో 8 ఇండ్లు ఖాళీ బూడిద అయ్యాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో వేసవికాలం రాగానే ఆదివాసి గిరిజన రైతులు ఎంతో ధన ప్రాణ నష్టాలకు ఓర్చి యభ్రాంతులకు గురవుతున్నారు.అంతేకాదు అడవుల్లో నివసించే వన్యప్రాణులు నిత్యం తిని ఆరగించే పనులు మొక్కలు సైతం కాలిపోతున్నాయి. నిత్యం పొగతో కూడిన మంటలతో ప్రధాన రహదారి మీదుగా ప్రయాణించే వాహదారులకు ప్రమాదాల గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి. వేసవికాలం సీజన్ ప్రారంభం కావడంతో చెట్ల ఆకులు రాలి ఎండలకు ఎండి అగీ పడగానే దావనంగా మంటలు వ్యాపిస్తున్నాయి. శనివారం మండలంలోని బీరెల్లి బయ్యారం రోడ్డు పై బంజర ఎల్లాపూర్, నాంపల్లి బంజర గ్రామాల మధ్యలో నీళ్ల ఒర్రె ప్రాంతాల్లో అడవులు విచ్చలవిడిగా కాలిపోతున్నాయి. అటవీ శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని వన ప్రేమికులు అంటున్నారు. ప్రతి సంవత్సరం వేసవికాలం వచ్చిందంటే అటవీశాఖ అధికారులు అగ్నికి ఆహుతి అవుతున్న మంటలను ఆర్పేందుకు చేపడుతున్న చర్యలు ఇబ్బందిగా మారి, సవాలుగానే మారుతుంది.

వైల్డ్ లైఫ్ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ నరేందర్ 'నవతెలంగాణ'వివరణ అడగగా అడవిలో ఏర్పడిన మంటలు నివారణకు చర్యలు చేపడుతున్నామని వైల్డ్ లైఫ్ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ నరేందర్ వివరించారు. ఏజెన్సీ వాసులకు మండల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజల భాగస్వామితోనే వీటి నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నీటి ఎద్దడి

ఖాళీ బిందెలతో కలెక్టర్ కార్యాలయం ఎదుట కాలనీ వాసుల ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ..జిల్లా క్లలెక్టర్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూమ్ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మేర సురేష్ అద్వర్యం లో కాలనీ వాసులు మహిళలు కాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. అంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా.. సురేష్ మాట్లాడుతూ.. గత కొంత కాలం గా వేశాలపల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎండకాలం సందర్భంగా బోర్లు ఎండి పోయి కాలనీల్లో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, సుమారు 300 ల కుటుంబాలు నివాసం ఉంటున్నారని, దాదాపు 1200 మంది ప్రజలు నివాసం ఉంటున్నారని వాళ్లకు మంచి నీరు లేక ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అక్కడ మీషన్ భగీరథ నీళ్ళకోసం సంపూ ఏర్పాటు చేశారు కాని ట్రాన్స్ ఫార్మర్ లేక మిషన్ భగీరథ నీళ్ళు ఇవ్వడం లేదన్నారు.ఇకకైనా జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే చొరవ చూపి మిషన్ భగీరథ వాటర్ సప్లయ్ చేయగలరని సురేష్ విజ్ఞప్తి చేశారు. ఎండాకాలం లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నా మార్గాలు ఏర్పాటు చేసి నీటి ఎద్దడిని తీర్చాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై పట్టింపు లేని కాంగ్రెస్

ప్రశ్నించే గొంతును నొక్కుతున్న రేవంత్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

నవతెలంగాణఏటూరునాగారం ఐటిడిఏ



సంక్షేమ పథకాలపై, ప్రజలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆరుగ్యారెంటీలు ఇవ్వలేక సీఎం రేవంత్‌రెడ్డి చేతులు ఎత్తేశాడన్నారు. మంత్రి సీతక్క కొండాయి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు గొప్పలు చెప్పుకోవడం కాదని ఇప్పటివరకు ఏ టెండర్లు లేక అది కాగితాలకే పరిమితమైందని టెండర్లను పూర్తిచేసే బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కమిషన్లుగా పంచుకోవడం సమంజసం కాదని, గ్రామ సభలను నిర్వహించి నాణ్యత పనులు చేపటాలన్నారు. మంగపేట మండలం బిల్ట్ కర్మాగారం తెరిపించడంలో స్థానిక మంత్రి, సీఎం రేవంత్‌రెడ్డి కి ఎలాంటి పట్టింపులేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేతనాలు అందజేసి వారి కష్టాల్లో పాలుపంచుకున్నామన్నారు. కార్మికులు వ్యవసాయ కూలీలుగా మారారని, చాలా మంది మనోవేదనతో ఆకలి చావులు చస్తున్నారన్నారు. బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపిస్తే వారికి రుణపడి ఉంటామన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు వారి జీవితం పై విరక్తి చెందుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై గొంతెంతి పోరాడుతామని, ప్రజలు, రైతుల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని లక్ష్మణ్‌బాబు అన్నారు. ఏటూరు నాగారం కేంద్రంగా మిర్చి కోల్డ్‌స్టోరేజ్‌లు నిర్మించాలన్నారు. ధాన్యంబస్తాలను నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నప్పటికీ వాటిని వినియోగంలోకి తీసుకురావడం లో మంత్రులు అధికార యంత్రాంగం విఫలమవుతున్నారన్నారు.రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై టిఆర్ఎస్ ప్రశ్నిస్తే వారినిసస్పెండ్ చేసి ప్రశ్నించే గొంతులను రేవంత్ ప్రభుత్వ నొక్కేస్తుందన్నారు .గోదావరి కరకట్ట నిర్మాణం చేయించడంలో మంత్రి ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. గోదావరిలో ఇసుకతవ్వకాలతో సమీపగ్రామీణ ప్రాంతాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రజా సమస్యలు, రైతుల సమస్యలు తీర్చేందుకు ప్రజాక్షేత్రంలో ఉంటామని, వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోవింద్‌నాయక్, గడదాసు సునీల్‌కుమార్, తాడూరి రఘు, కుడుముల నర్సింహులు, సుగ్గుల సమ్మయ్య, మల్లారెడ్డి, గండెపల్లి నర్సయ్య, రాజు, ఖాజాపాషా, చింత కష్ణ, నూతి కష్ణ, ప్రదీప్‌కుమార్, చంద్రబాబు, బోజారావు, కాళ్ల రామకష్ణ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోలం కష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతోటి, విద్యార్థులకు బోధన చేశారు. విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా, ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోలం కృష్ణయ్య మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయమైందని తెలిపారు. నిజజీవితంలో కూడా సమాజానంలో ఏ విధంగా ఉండాలని విషయంలో సీఈ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మజ, కవిత, రాజబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలన, పశువుల అక్రమ రవాణాపై కృషి

ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ములుగు జిల్లా ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో అక్రమంగా సాగుతున్న పశువుల రవాణా గంజాయి నిర్మూలనకు అహర్నిశలు కషి చేస్తున్నట్లు ఏటూరునాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ శనివారం ఒక ప్రకటన రూపంలో తెలిపారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు2024 నుండి 25 సంవత్సరం మార్చి నాటికి అక్రమంగా పశువులను తరలిస్తున్న 68 నేరస్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. వీరు తరలిస్తున్న మొత్తం 331 పశువులను స్వాధీన పరుచుకుని గోశాలకు తరలించామన్నారు. అదేవిధంగా 2024 నుండి 25 మార్చి నాటికి గంజాయి అక్రమంగా తరలిస్తున్న 42 మంది నేరస్తులను పట్టుకుని 14 లక్షల 37వేల 825 రూపాయలు విలువగల 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో 40 మంది నేరస్థులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామన్నారు.గంజాయి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేసి నిరంతరం వారిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. డాగ్స్ స్కాడ్ బందాలతో అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాల రవాణా జరుగుతుందని ఎవరైనా పసిగడితే వెంటనే 100 కి గాని 1908 నెంబర్ గాని ఫోన్ చేయాలన్నారు. గంజాయి నిర్మూలన కోసం అందరి సహకారం ఉండాలన్నారు.

ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్‌గా చింతకుంట్ల సదానందం

నవతెలంగాణ మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి సూచన మేరకు మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో శనివారం చింతకుంట్ల సదానందంను మహాదేవపూర్ టౌన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారికి క్రియాశీలక బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ లింగాల సుశాంత్ పాల్గొన్నారు.



పట్టాభి సీతారామ లగ్నపత్రికను అందజేత

ఆలయ అభివృద్ధికి నగదు అందజేత

నవ తెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ 6 ఆదివారం జరగబోయే శ్రీపట్టాభి సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ్ మహోత్సవ లగ్న పత్రికను వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం అందజేశారు అదేవిధంగా గణపురం వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ అనగాని నరహరి ఆలయ అభివద్ధి కొరకు నగదును ఆలయ అధ్యక్షులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి . నారాయణ బాబు

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్

జిల్లాలోని ప్రతీ గ్రామంనుండి డిగ్రీ చదువుకొని ఉచితంగా సేవ చేయాలనే గుణం కలిగిన యువత కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి . నారాయణ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కేసులను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే బహత్తర కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ శ్రీకారం చుట్టిందని అన్నారు.కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి విలువైన డబ్బులు, సమయాన్ని కోల్పోతున్నారని, వివాదలు లేని సమాజ నిర్మాణం కోసం రాజీ మార్గంలో కేసులను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ నుంచి డిగ్రీ చదువుకున్న యువత (ముగ్గురు యువకులు,ఒక యువతి) డబ్బులు ఆశించకుండా, స్వచ్ఛందంగా సేవచేయాలనే గుణం కలిగిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థలో సంప్రదించాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
జనగామ
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

నేడు జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి

రూ.630 కోట్ల పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జనగామ

నేడు జనగామ జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్ర మాల శంకుస్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా జిల్లా అధికారులు పూర్తి చేశారు.

రూ.630.27 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నిర్వహించు రూ. 630.27 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో ప్రధానంగా రూ.200కోట్లతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం, స్టేషన్ ఘన్పూర్ డివిజన్ ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవననిర్మాణం, ఆర్ఎస్ ఘన్పూర్ రిజర్వాయర్ కాలువ నిర్మాణం పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు తదితర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

హాజరుకానున్న పలువురు మంత్రులు..

జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించు పలు అభివద్ధి సంక్షేమ పథకాల శంకుస్థాపనకు వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర మంత్రులు సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ బాబు ఉత్తంకుమార్ రెడ్డి కొండ సురేఖతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఇలా...

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

మధ్యాహ్నం 1 గంటకు స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి, పాలకుర్తి రోడ్డులో గల సభాస్థలికి హెలిప్యాడ్ లో సీఎం రేవంత్ రెడ్డి చేరుకుంటారు. మధ్యాహ్నం 1:10నుంచి 1:20 గంటల వరకు ఇందిరమ్మ మహిళా శక్తి స్టాల్స్, స్వయం సహాయక గ్రామీణ సంఘాలకు బస్సుల కేటాయింపు ప్రదర్శన తిలకిస్తారు. మధ్యాహ్నం 1:25 గంటల నుంచి 3గంటల వరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. తిరిగి మధ్యాహ్నం 3.10 గంటలకు కార్యక్రమం ముగింపు ఉంటుంది.

21న గౌడ్ల ధర్నా జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టాలని గౌడ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 21న తలపెట్టిన ఒకరోజు దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడ సంఘాల నాయకులు కోరారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గోపా నాయకులు కన్నా పరశు రాములుగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం వంగ సదానందం గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, బాల్నె వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్యగౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, మార్క ఉపేందర్ గౌడ్, అంబాల రఘునాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, బైరగోని యాదగిరి గౌడ్లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న నామకరణం చేయాలన్నారు. అందుకోసం 21న గౌడ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించు దీక్షా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు బూడిద నర్సయ్య గౌడ్, గూడేటి రామచందర్ గౌడ్, తండా రమేష్ గౌడ్, అంబాల సంపత్ గౌడ్, బైరి బాలరాజు గౌడ్, బాల్నే వెంకటేష్ గౌడ్, పా డిశెట్టి వెంకన్నగౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, దూడల రాజాసంపత్ గౌడ్, బైర గోని రఘు గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, పగిడిపల్లి రాజు గౌడ్, అంబాల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రం సంతాప సభలో సీపీఐ(ఎం) నేతల నివాళి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం గత పది రోజులు క్రితం మరణించగా శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సంతాప సభ జరిపారు. ఇట్టి సంతాప సభకు హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పార్టీ నాయకులు రామచంద్రం చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ సర్పంచి గా 20 సంవత్సరాల పాటు రామచంద్రం పాలకుర్తిలో గ్రామ అభివద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు. పాలకుర్తి మండలంలో పార్టీ అభివద్ధికి , కార్మికుల కర్షకుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. సర్పంచ్ బాధ్యతతో పాటు పార్టీలో డివిజన్ కమిటీ సభ్యులుగా కూడ పని చేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఎదునూరి మదార్, బెల్లి సంపత్, పార్టీ సభ్యులు నక్క రవి, కౌడ గాని మల్లేష్, యాదనాల చిరంజీవి, మామిడాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి పోలీస్ స్టేషన్లో రెండవ ఎస్ఐగా పనిచేస్తున్న మేకల లింగారెడ్డి మానవత్వాన్ని చాటుకున్నాడు. భానుడి భగభగకు ఎండలు మండుతుండడంతో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థిని, విద్యార్థులకు శనివారం అరటి పండ్లతో పాటు వాటర్‌బాటిల్లను అందజేశారు. ఎండకు విద్యార్థిని విద్యార్థులు డీహైడ్రేషన్ కాకుండా ఉండడం కోసం పండ్లు, వాటర్ బాటిల్ పంపిణీ చేశానని తెలిపారు. మానవత్వం చాటుకున్న ఎస్ఐ లింగారెడ్డిని విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ జితేందర్‌రెడ్డి, సీనియర్ లెక్చరర్ పోల్‌రాజు,డిటి శంకర్ తదితరులు పాల్గొని ఎస్సైని అభినందించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని విద్యార్థుల బిక్షటన

నవతెలంగాణ-జనగామ



విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని కోరుతూ వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వందల మంది విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి భిక్షాటన చేశారు. కాలేజీలకు స్కాలర్షిప్స్ విడుదల చేయమంటే ప్రభుత్వం నిధులు లేవని చెప్పడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనీ, కాలేజీలు మూతపడితే ఎలా చదువుకోవాలని శనివారం జనగామ జిల్లా కేంద్రంలో విద్యార్థులు వినూత్నంగా షాపుల వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవు కాబట్టి మేము భిక్షాటన చేసి ప్రభుత్వానికి నిధులు పంపిస్తాము, బిక్షటన చేయండి అంటూ కోరుతూ వాహనదారుల వద్ద, షాపు వద్దకు బాలికలు, బాలురు తిరుగుతూ విద్యార్థుల ఆవేదన చెపుతూ భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా విఎస్ఎఫ్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు భిక్షాటన చేసి నిధులు సేకరిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం

- రూ.800కోట్ల అభివృద్ధి పనులు మంజూరు
- ఉమ్మడి జిల్లా రూపు రేఖలు మారబోతున్నాయి
- ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయమని, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడమే తన లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్యనజీరుద్దీన్ శనివారం సీఎం సభా స్థలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.800కోట్ల విలువైన అభివద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకి సీఎం విచ్చేస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, వరంగల్ పోలీస్కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పెద్దమొత్తంలో నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాలేదని ఎమ్మెల్యే అన్నారు. నేడు మధ్యాహ్నం 12గంటలకు సీఎం సభాస్థలికి చేరుకుంటారని పేర్కొన్నారు. 50వేల మందితో భారీ బహిరంగ సభ జరగనుందన్నారు.సభకు సంబంధించిన అన్నిఏర్పాట్లు చేస్తున్నామని ఎక్కడా లోటుపాట్లు లేకుండా అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సీఎంకు ఘనస్వాగతం పలకాలని కోరారు.

గతంలో ఇంతటి పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు. ప్రారంభమైన పనులను 18నెలల్లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికి భారీ జన సమీకరణతో కతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు.



ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ఏయిర్ పోర్ట్ నిర్మాణ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్ అభివద్ధి జరుగుతుందన్నారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని డివిజన్ అభివద్ధికి కషి చేస్తానని ఎంపీ అన్నారు. సమిష్టి కషితో రానున్న రోజులలో వరంగల్ జిల్లాను మరింత అభివద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, నాగరబోయిన శ్రీరాములు, పోశాల క్రిష్ణ, యూత్ నాయకులు ఇల్లందుల విజయ్, రాపోలు చరణ్ రెడ్డి, నీలం యువరాజ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరాలజల్లు పైనే ఆశలు

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రూ. 800కోట్ల వ్యయంతోజరిగే పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు, ఆవిష్క రణలు చేయనున్నారు. నియోజకవర్గ ప్రజలు మరిన్నివరాలు కురిపిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమం స్టేషన్ఘన్పూర్ పరిధిలోని శివునిపల్లిలో, పాలకుర్తిరోడ్డులోగల మైదానంలో జరిగే బహిరంగసభలో ప్రసంగించనున్నారు.ముందుగా అంతర్జాతీయప్రమాణాలతో కూడినయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవెల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట వరకు వెళ్లే ప్రధాన కాలువ సిసి లైనింగ్ నిర్మాణం ఏర్పాటు, జాతీయ ప్రధాన రహదారి నుంచి మల్లన్న గండి వరకు రోడ్డు వెడల్పు, ట్రాన్స్కో డీఈఈ కార్యాలయం, 33/11సబ్ స్టేషన్ల ప్రారంభించే కార్యక్రమం, గిరిజన బంజారా భవన్, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణం పనులకు రూ.800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు అనంతరం బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు.

రేవంత్ వైపు ప్రజల చూపు ...

నిరుద్యోగులు మహిళలు వ్యవసాయ కూలీలు సీఎం రేవంత్ రెడ్డి వైపు చూస్తున్నారు ఎన్నికలకు ముందు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లేకుండా ఉండే యువకులకు నిరుద్యోగ భతి ఇస్తామన్నారు అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఇప్పటికీ మతి ఇవ్వలేదు ఇక మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పారు బాలికలకు స్కూటీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

ఇక ఇచ్చిన ఆరు గ్యారెంటీలలోనూ పాక్షికంగానే అమలు అయ్యాయి రుణమాఫీ పాక్షికంగానే అమూల్ అయ్యాయి నేడు స్టేషన్ ఘనపూర్ లో జరిగే బహిరంగ సభలో పథకాలపై ప్రకటన చేస్తారని పలువురు లబ్దిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు వచ్చే రాష్ట్ర బడ్జెట్లోనైనా ప్రాధాన్యత రంగాలకు అధిక నిధులు కేటాయిస్తారని, లెదర్ పార్క్ పునరుద్ధరణ పై దళిత యువత ఆశతో ఎదురుచూస్తోంది. దళిత, సామాజిక రంగాల వారికి చేయూతనిచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆశపడుతున్నారు.

లెదర్‌పార్క్ పునరుద్ధరించి ఉపాధి అవకాశాలు కల్పించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లెదర్‌పార్క్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి నిరుపయోగంగాఉన్న లెదర్‌పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2003లో స్థానికంగా ఉన్న చర్మకారుల ఉపాధికై నాడు మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేసి నిర్మించిన లెదర్ పార్కు నిరుపయోగంగా మారిందన్నారు. నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న తరుణంలో లెదర్ పార్క్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 25 ఎకరాలలో నిర్మాణానికి తలపెట్టిన లెదర్ పార్కు ఉపయోగంలోకి వస్తే ప్రత్యక్షంగా 2వేల మంది ఈప్రాంత యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. లెదర్ పార్కు పునరుద్ధరణపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి సభలో స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరారు. నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు.ఎండిపోయిన పంటలకు,ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజావిశ్వాసం కోల్పోయి, గత ప్రభుత్వాలకు పట్టిన దుస్థితి, ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, మునిగే నరసింహులు, కత్తుల రాజు, ప్రజా సంఘాల నాయకులు దైద కుమార్, పోలాసు పద్మాకర్, శాతపురం రవి, మర్రి సతీష్, కొలిపాక అశోక్, కవ్వకొల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు బందోబస్తు

- బందోబస్తు విధుల్లో 800మంది పోలీస్ సిబ్బంది
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తులు ఏర్పాటు చేయడం జరిగిందని 800 మంది పైగా పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు ఉపయోగిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సీఎం పర్యటనలో భాగంగా సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించారు. బందోబస్తు సందర్భంగా వచ్చినటువంటి అధికారులు, సిబ్బందికి బందోబస్తు పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు బహిరంగ సభ సందర్భంగా ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. సెక్టార్లుగా విభజించి ఎసీపీలు, అడిషనల్ ఎసీపీ, డిఎసీపీలు, ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, మహిళా కానిస్టేబుళ్ళు, మహిళ హెూంగార్డులు, స్పెషల్ పార్టీ, రోప్ పార్టీస్, బీడీ టీమ్స్, డాగ్‌స్క్వాడ్, సెక్యూరిటీ వింగ్, మస్తీ పోలీస్ సిబ్బంది, మొత్తం ఎనిమిది వందల మంది పోలీస్‌లతో పటిష్టమైనటువంటి బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయమే పోలీసు అధికారులు సిబ్బంది నీట్ యూనిఫాంలో కేటాయించబడిన బాధ్యతలలో హాజరుకావాలని, వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నందున అందరితో మర్యాదగా వ్యవహరించాలని అధికారులు అందరికీ కమ్యూనికేషన్ షర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టించాలని రోడ్డుపైన వాహనాలు నిలబడకుండా చూడాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్ర మంలో డిసిపి రాజమహేంద్రనాయక్, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, సిఐలు వేణు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు వివిధ జిల్లాల పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిడుగు గ్రామ అభివృద్ధి బాధ్యత నాదే : కడియం

- ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జఫర్‌గడ్

తిడుగు గ్రామా న్ని అన్ని విధాల అన్ని రంగాల్లో అభివద్ధి చేసే బాధ్యత నాది అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తిడుగు గ్రామంలో వరంగల్ బస్టాండ్ నుండి గర్నెపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను శనివారం ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిడుగు, సాగరం గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సర్వీస్ ఏర్పాటు జరిగిందన్నారు. ఒక్కరోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదు ఆర్టీసీ అధికారులకు సూచించారు. లిరేపు జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలి,ఎన్నో రోజులుగా తిడుగు, సాగరం గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. తిడుగు, సాగరం గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ప్రత్యేకంగా ఆర్టీసీ డీఎం గారికి బస్సు సర్వీస్ ప్రాముఖ్యతను వివరించి బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదని ఆర్టీసీ డీఎం గారికి సూచించారు. డుగు గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు ఇచ్చానని, అలాగే 5లక్షలతో ఓపెన్‌జిమ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే గ్రామానికి బీటి రోడ్డు, మహిళా కమ్యూనిటీ హల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రేపు జరిగే బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బజ్జూరి కృష్ణమూర్తి, నల్ల తీగల భాష, బజ్జూరి మణికంఠ్ తదితరులు పాల్గొన్నారు.



ఎండిన పంటలకు రూ.50వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) రాస్తారోకో











నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు ఎన్ని ఎకరాలు నష్టపోయారని గుర్తించి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్య దర్శి మాచర్ల సారయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని, మాది రైతు పక్షపాతి ప్రభుత్వం అంటు కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తుందని విమర్శించారు. పాలకుర్తిలో ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న పాలకుర్తి, , చెన్నూరు రిజర్వాయర్లకు గత ప్రభుత్వం నిధులు కేటాయించినను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నను పనులు పూర్తిచేయకపోవడం చెరువులు,కుంటలు నింపక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోక పోవడం వల్ల రైతులకు శాపంగా మారిందినీ అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోక పోవడం వల్లనే రైతుల పంటలు ఎండిపోతున్న ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం రైతు ల ఎండిపోయిన పంటలను సర్వే చేసి తగిన నష్టపరిహారం అందించాలని , లేని యెడల రైతులను ఐక్యం చేసి సమరశీల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, వివిధ గ్రామాల నాయ కులు పనికెరా భాస్కర్, నక్క రవి, సాయిలు, పి. సాంబయ్య, కౌడగాని మల్లేష్, యాదనాల చిరంజీవి, సోమయ్య, సోమ నరసయ్య, లింగన్న పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ప్రభుత్వఅధికారులకు ముందు చూపు లేకపోవడం వలన చేతికి అందవచ్చిన వరి పంటలు ఇప్పటికే 45 శాతం పంట పొలాలు ఎండిపోయాయని భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఎండిపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని, సీఎం ఈనెల 16న స్టేషన్ఘన్పూర్‌కు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి స్పందించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ లు కోరారు. శనివారం రోజున జిల్లాలో ఎండిపోయిన వరి పంటల కు 50వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి మిన్నలాపురం ఎల్లయ్య అన్నయబోయిన రాజు భైరగోని బలరాం ఇంజ ఎల్లయ్య తాడెం రాములు బుర్రి సుధాకర్ గుడికందుల బాల నరసయ్య కర్రె రాములు నరసింహులు గంధమల్ల నరసింహ స్వామి మానేపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ఘనపూర్ : రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు సాగునీరు అందక ఎండిపోతున్నాయని, స్టేషన్ ఘనపూర్ పర్యటనకు విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రైతాంగం పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలసి శనివారం చిల్పూర్ మండలం వెంకటేశ్వరపల్లి వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు తగ్గడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. యాసంగిలో నీటి వనరుల ఆధారంగానే రైతులు తక్కువ ఎకరాల్లో పంటలు వేసుకున్నారని అన్నారు. వేసిన కొద్దిపాటి పంటలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో చెరువులు, కుంటలు నింపకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులతో సర్వే చేపట్టి, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మల్లన్న గండి ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందించి, రైతుల సమస్యను పరిష్కరించాలని, లేదంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒడగొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల ప్రభాకర్, సాదం శ్రీనివాస్, సాధం పరమేష్, సాధం రామరాజు, నారబోయిన బిక్షపతి ఊరడి బుచ్చి రాజు, సాధం రాజు, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : రాష్ట్రంలో, మండలంలో ఎండిన వరి పంటలకు సర్వే చేసి నష్టపరిహారం 50,000 ఎకరాకు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండెబైన రాజు డిమాండ్ చేశారు. ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారం అందించాలని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో ప్రధాన రోడ్డుపై సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్టేషన్ఘన్పూర్ వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సభలో రాష్ట్రంలో ఎండిపోతున్న వరి పంట పొలాలకు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండలంలో నత్త నడక నడుస్తున్న, కెనాల్ కాలువలు, వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదుల కాలువ ద్వారా ఎండుతున్న వరి, మొక్కజొన్న చేనులకు వెంటనే సాగునీరు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, నక్క యాకయ్య, శంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : ఎండిపోయిన పంటకు ఎకరానికి రూ.50వేలపంట నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పటేల్ గూడెం జనగామ సూర్యాపేట జాతీయ కుందారం క్రాస్ వద్ద హైవే రోడ్డుపైన రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో దేవాదుల ప్రాజెక్టు నుండి చెరువులకు కుంటలకు నీరు అందించకపోవడం వల్ల రైతులు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తున్నారు వ్యవసాయం చేసుకుంటే అప్పుల బాధతో రైతులు ఇబ్బందుల పాలు అవుతున్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గోసంగి శంకరయ్య మబ్బు ఉప్పలయ్య అతియాసుల్తానా కడారి శ్రీను పాలమాకుల రవి కుమ్మరికుంట్ల పోశమ్మ తుంగ రాములు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో రైతులు జాగ్రత్తగా పాటించాలి

కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు



నవతెలంగాణ -మరిపెడ

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో రైతాంగం అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ క్షేత్రాలకు పనుల కోసం వెళ్లే రైతులు కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా రైతులు ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాలని సూచించారు. మరో మూడు రోజులపాటు ఇదే విధంగా వాతావరణం ఉంటుందన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు అవసరం అన్నారు. పంటలకు సంబంధించి వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలు పాటించాలని, ఎండ సమయాల్లో విద్యుత్ మోటార్లు ఎక్కువ సమయం నడిపించడం వల్ల కాలిపోయే ప్రమాదం ఉందన్నారు. అత్యవసర

మిర్చి పంటకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్



నవతెలంగాణ-గార్ల

తీవ్ర సంక్షోభానికి గురౌతున్న వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టి, మిర్చి పంటకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డోర్నకల్ పట్టణ కేంద్రంలోని అశోక్ భవనంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండిస్తున్న మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల బారిన పడుతున్నారని ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకునేలా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో ముఖ్య పంటగా రైతులు ఎక్కువగా సాగు చేస్తున్న మిర్చి పంటకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో వేసవిలో త్రాగునీటి సమస్యలు వస్తున్నాయని సమస్యను పరిష్కరిం చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలను వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురైన సిపిఎం పార్టీ నాయకులు జివిఆర్ ను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్ కుమార్, మండల కమిటీ సభ్యులు పి.వెంకట్రాములు,కె. సైదులు,జి. రవి, బి.వెంకటలక్ష్మి, దాసరి మల్లేశం, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి



నవతెలంగాణ-బయ్యారం

బడ్జెట్‌లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేర రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలో శనివారం కెవిపిఎస్ మండల స్థాయి సమావేశం నిడి గొండ చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బడ్జెట్ లో దళితుల జనాభా ధమాషా ప్రకారం నిధులు కేటాయించాలి, కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మార్చి 19 న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో దళితుల జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించాలని, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం బడ్జెట్ లో సరిపడా నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల దురంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని కులాంతర వివాహియతుల రక్షణ చట్టం కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయాలని ఇటీవల నల్గొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టులో ప్రణయ్ హత్య కేసులో కుల దురంకారులకు చంప చెల్లుమనే తీర్పు వచ్చిందన్నారు. ఈ తీర్పు అట్టడుగు వర్గాలకు ఒక ధైర్యాన్ని భరోసానిస్తుందని తీర్పు పట్ల కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ నెలలో మహనీయుల మాసంగా ప్రకటించుకుని పులే, అంబేద్కర్ జన జాతర నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, సిరిగిరి బుజ్జిబాబు, నిడికొండ మారప్ప, బొబ్బిలి, శ్యాంసుందర్, కళ్యాణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నూకల శ్రీనివాస్ రెడ్డికి ఘన నివాళి



నవతెలంగాణ -మరిపెడ

మండలంలోని ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీరంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో ఇటీవల మరణిం చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శనివారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, జిల్లా మాజి కో ఆప్షన్ ఆయుబ్ పాషా, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, నాయకులు రాంబాబు నాయక్, రవీందర్ నాయక్ వున్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు బహుకరణ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసముద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్ను లను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా డబ్ల్యూ.టి.ఎల్.ఎం. వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, పిల్లి సరిత మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు లోను కాకుండా ధైర్యంగా ఎగ్జామ్స్ రాసి, మంచి మంచి ఫలితాలు పొందాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సంతోష్, దాసరి ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయులు లింగమూర్తి, నాగమణి, రోజారాణి, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

ఏ.ఐ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎంఈఓ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కృత్రిమ మేధస్సును పెంపొందించడం కోసం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఇంటికన్నె ప్రాథమిక పాఠశాలలో ప్రాజెక్టును శనివారం మండల విద్యాశాఖ అధికారి కాలేరి యాదగిరి హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధస్సు పై పరిజ్ఞానం ఉండుటకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఎడ్ల సంపత్ రెడ్డి, శారదాబాయి, ఓమ్నీ, గ్రామ కార్యదర్శి సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : పేద విద్యార్థులు సాంకేతిక విద్య పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మాపురంలోని కంప్యూటర్లను వినియోగించుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాఫ్ట్వేర్ సహకారంతో విద్యార్థుల వారిగా అభ్యాసనంలో ముందుకు తీసుకెళ్లడానికి గాను ఈ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శీను బాబు, ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, యాకుబ్ రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ బకాయి వేతనాలను అందించాలి



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి 3 నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. యూనియన్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల మొదటి తారీఖున గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు అందిస్తానని ఇచ్చిన హామీ విస్మరిం చారని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, సహాయ కార్యదర్శి పైడిపాల ప్రమోద్, మండల నాయకులు యాకయ్య, గుంశావళి, యాకయ్య సురేందం పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షా సెంటర్ల దగ్గర 144 సెక్షన్ అమలు

ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ, సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (46) సెంటర్లలో బాయ్స్ (4189), గర్ల్స్ (4005), మొత్తం (8194) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.

హాల్ టికెట్ల డౌన్లోడ్ విషయం, సెంటర్ల వివరాలు తదితర అంశాల కోసం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, నెంబర్, 9492585375, లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీఓ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, డి.ఎ.ఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, రవీందర్, పోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అల్లి శ్రీనివాస్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయండి

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్లపు సోమయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి సంస్మరణ సభ 16న నిర్వహించడం జరుగుతుందని జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్లపు సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన పార్టీ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సోమయ్య గారు హాజరై మాట్లాడుతూ ఈ సభకు సీపీఎం పార్టీ కేంద్ర సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, సీనియర్ నాయకులు జి.రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరవుతున్నారన్నారు. అల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టిన ఉన్నత ఆలోచనలతో సీపీఎం ఎర్రజెండా చేతపట్టి పేద బడుగు బలహీన వర్గాల కోసం తన వంతు కృషి చేశారన్నారు. మానుకోట పట్టణ కార్యదర్శిగా పనిచేసి అంచలంచలుగా పార్టీలో మానుకోట టూ టౌన్ సెక్రటరీగా జిల్లా కమిటీ సభ్యుడి వరకు ఎదిగి పట్టణంలో పలుభూ పోరాటాలలో పాల్గొని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. రేపు జరగబోయే సభలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, రావుల రాజు, చీపిరిగా యాకన్న, హేమా నాయక్ నక్క సైదులు బానోత్ వెంకన్న ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రైతాంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...రైతాంగ సమస్యల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కాలం వెలబుచ్చుతున్నాయని విమర్శించారు. రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యలకు పాలవుతున్నా ప్రభుత్వాలు మాత్రం చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట బీమా పథకం ద్వారా పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లిస్తామని అనేక దఫాలు చెప్పినప్పటికీ ఏ యొక్క రైతుకు పరిహారం అందించలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి హామీలు ఇచ్చిన రైతాంగ సమస్యలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా ఎకరానికి రూ12000 లు, వరి ధాన్యానికి కింటాకు రూ 500లు బోనస్, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12000లు నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామగిరి బిక్షం, రామచంద్రుల మురళి, రామకృష్ణ, వీరబోయిన ఐలయ్య, యుగంధర్, బుచ్చయ్య, కొత్త రామదాసు, వల్లాల బిక్షం, నందగిరి సత్యం, ఇస్లావత్ రాము, గుగులోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే చెల్లించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు తమ్మెర విశ్వేశ్వరరావు



నవతెలంగాణ తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తొర్రూరు మండల మహాసభ శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో బొమ్మెర ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా తమ్మెర విశ్వేశ్వరరావు పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు, మరియు నెల్లూరు నాగేశ్వరరావు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వ్యవసాయాన్ని నష్టపెట్టే విధానాన్ని కొనసాగిస్తున్నారు అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల ముందర సమైక్య రైతు పోరాట సమితికి పంటల గిట్టుబాటు ధరకు చట్టం చేస్తామని, అదేవిధంగా కార్పొరేట్ వ్యవసాయాన్ని దేశంలో ప్రవేశపెట్టబోమని, తదితర డిమాండ్లను అమలు చేస్తామని హామీ ఇచ్చి, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ హామీలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. రైతు రుణమాఫీ, చిన్న, సన్న కారు రైతులకు కూడా మాఫీ కాక, బ్యాంకులలో తీసుకున్న అప్పులకు మిత్తి పెరుగుతూ రైతాంగం దీన వ్యవస్థలో ఉందన్నారు. అట్లాగే గతంలో ఖచ్చితంగా వచ్చే రైతుబంధు పైసలు కూడా ఈ ప్రభుత్వంలో సన్నా, చిన్నకారు రైతులకు కూడా పైసలు వేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. మిర్చి పంట పండిస్తే ధర రాక మార్కెట్లో అమ్ముడు పోక, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈనెల 18వ తారీఖు నాడు బయ్యారంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని,తర్వాత నిజామాబాదులో జరిగే రాష్ట్ర మహాసభ ద్వారా, రైతులను చైతన్యవంతం చేసి, వారి సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం పాటుపడుతుందని హామీ ఇచ్చారు.

మండల కమిటీ ఎన్నిక....

ఈ మహాసభలో మండల అధ్యక్షులుగా అజ్మీర వీరన్న, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి ఏకాంతం, కోశాధికారిగా పేరబోయిన కిరణ్ లను ,మరొక నలుగురిని మండల సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఎల్లయ్య, బూరుగు యాదగిరి, బానోతు నరసింహ, సంకినేని బిక్షం, గుగులోతు మంగీలాల్ పాల్గొన్నారు.

కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఏఐసీటియు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నల ఆధ్వర్యంలో ప్లేకార్డ్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్స్,డాటా ఎంట్రీ ఆపరేటర్స్, ఏఎల్ఓ, ఏసిఎల్, డీసీఎల్, జేసిఎల్ పోస్టులను భర్తీ చేయాలని, భవన ఇతర నిర్మాణ కార్మికులు క్లైముల కొరకు ఆన్లైన్ దరఖాస్తులు తీసుకొని 10 నెలల కాలం దాటిన ఇంతవరకు సంక్షేమ బోర్డు నుండి వారి వారి ఖాతాలలో డబ్బులు పడకపోవడం మూలంగా లబ్ధిదారులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికశాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,జిల్లా కార్యవర్గ సభ్యులు దారావత్ రమేష్, మాచర్ల వెంకన్న,పాము రవి, యాకన్నలు పాల్గొన్నారు.

న్యూ క్రిమినల్ లాపట్ల అవగాహన ఉండాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం రూపొందించిన న్యూ క్రిమినల్ లాగట్ల బాలికలకు అవగాహన ఉండాలని షీటీం ఎస్ఐ ఆనందం అన్నారు. శనివారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆదేశానుసరంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తొర్రూర్, మహబూబాబాద్. షీ టీం ఎస్సై ఆనందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు లా అండ్ ఆర్డర్ పట్ల సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. బాలికలు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 కు ఫోన్ చేయాలని తెలిపారు మహిళలు బాలికలు ఆపదలు ఉన్నప్పుడు 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 150 మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుందన్నారు. షీటీంకి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసినచో తగిన చర్య తీసుకుంటామన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కస్తూర్బా బాలికల విద్యాలయం హెచ్ఎం శైలజ అధ్యాపక సిబ్బంది, షీటీం సిబ్బంది పార్వతి రమేష్ భరోసా సిబ్బంది జయశ్రీ మరియు బేబీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి, శివ కుమార్ పాణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ టాలంట్ టెస్ట్ ఫలితాలు విడుదల

ఫలితాలు విడుదల చేసిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ఫలితాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి కలెక్టరేట్ కార్యలయం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో ఉంచాలని తెలియజేశారు.. అనంతరం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కుల వివరాల కోసం విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులను, యాజమాన్యాలను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గంధసిరి జ్యోతి, బస్సు పట్ల మధు, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు వీరేందర్, వంశీ మహేష్ వినోద్ పాల్గొన్నారు.

పంట పొలాలకు నీళ్ళు విడుదల చేయాలి

ఎఐకెఎంఎస్ నాయకులు ఆలకుంట్ల సాయన్న



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఎండిపోతున్న పంట పొలాలకు ఆకేరు వాగులోకి నీరు అందించాలని మహబూబాబాద్, పాలకుర్తి ఎమ్మెల్యేలు ఇద్దరు ఉన్న ఆకేరు వాగు రైతులను పట్టించుకోవడంలేదని శనివారం తొర్రూర్ మహబూబాబాద్ ప్రధాన రహదారి బ్రిడ్జిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ అధ్యక్షుడు ఏఐకె ఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ రైతుల పంట పొలాలకు నీళ్ల లేక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని రైతులకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నిరు అందించి రైతులను ఆదుకోవాలని, లేకుంటే ఆందోళన తీవ్రతరం చేసి నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యశోద యాకూబ్, పాశం యాకయ్య, నాలమాస సంపత్, చీర బోయిన వెంకట్ నారాయణ, కాశమల్ల వెంకటయ్య, బొంతు దేవరాజు, సురేష్, బానోతు వెంకన్న, చీకటి సంపత్, సూర ఎలేందర్, మల్లెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించి ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ మండల పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్న కుమారుడు బాలకృష్ణ-అశ్విని వివాహ వేడుకలు మండలంలోని అవుతాపురం గ్రామంలో శనివారం ఘనంగా జరిగింది. వివాహ వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హను మండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల ఇంచార్జి విజయ్‌పాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఉపా ధ్యక్షుడు రంగు మురళి, డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, మాజీ ఎంపీటీసీ సోమన్న నాయక్, సీనియర్ నాయకులు ఎండీ ముక్తార్ పాషా, డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి ఉన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తిదాం

పీహెచ్‌సీ డాక్టర్ గుగులోతు రవి



నవతెలంగాణ - మరిపెడ

ప్రభుత్వం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం ఈ నెల మార్చి 16 వ తారీకు నుండి మార్చి 31 వరకు ప్రతి ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు లెప్రసీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని డాక్టర్ రవి అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ కుష్టు వ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రములలో ఉచితముగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, లక్ష్మికుమారి, పద్మ, పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశం నుంచి బయటికొచ్చిన లైసెన్స్ సర్వేయర్సు

నవతెలంగాణ-వరంగల్

హనుమకొండ డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్-2020అవగాహన సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్ఆర్ఎస్ స్కీంలో లైసెన్సెడ్ సర్వేయర్స్ పాత్ర కీలకంగా ఉండడంతో గత స్కీంలో వారి ద్వారా ప్రజల్లోకి త్వరగా వెళ్లి పథకం విజయవంతం అయిందని, ఇప్పుడు కూడా వారిని ఉపయోగించుకోవడం వల్ల విజయవంతం అవుతుందని చెప్పడంతో ఓ ఉన్నత అధికారి లైసెన్స్ సర్వేయర్ల గురుంచి మాట్లాడుకోవడం అవసరం లేదని ఈ పథకంలో వారి పాత్ర ఏమి ఉండదని తేల్చి చెప్పడతో జీడబ్ల్యూఎంసీ, కుడా లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ వారు వెంటనే ఆ సమావేశం నుండి బయటకు వచ్చామని సర్వేర్లు తెలిపారు.



మొక్కలే జీవకోటి మనుగడకు మూలం

నవతెలంగాణ-నెక్కొండ

భూమిపై జీవకోటి మనుగడకు మొక్కలే మూలాధారంగా నిలుస్తున్నాయని, మొక్కల సంరక్షణ చేపడితేనే మనుగడ సాధ్యమవుతుందని కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్ అన్నారు. కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్ కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెక్కొండలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో అశోక్ మొక్కనాటి సంరక్షణ బాధ్యతలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, రామాలయ కమిటీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రశాంత్, సుబ్బారెడ్డి, చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శిరీషరాము, లావుడ్యా తిరుమల్, ముద్రబోయిన శ్రీకాంత్, పెండ్లి రవి, సురేష్, కుమారస్వామి, సూర్యనారాయణ, సంతోష్, సురేష్, గణేష్, నైజాం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి ముఖ్యం

నవతెలంగాణ-నెక్కొండ

విద్యాభ్యాస్యంతో పాటు విద్యార్థులకు సమాజ పోకడలపై విద్యార్థులు భాషా, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగరాజు అన్నారు. నెక్కొండలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఏఓ మాట్లాడుతూ బాలికలకు ముఖ్యంగా విద్య అత్యంత ప్రాధాన్యమైనదని, బాలికలు, మహిళలు సాధికారత దిశగా కృషి చేయాలన్నారు. సమాజంలో మంచి, చెడులపై బాలికలు అవగాహన పెంచుకుంటే మిగిలిన రంగాల్లో రాణించడం సాధ్యమని, బాలికలు చదువుతోనే అన్ని రంగాల్లో రాణించి ఉన్నతంగా స్థిరపడడం సాధ్యమన్నారు. పత్రికలను చదవడంతో సమాజ పరిజ్ఞానం పెంపొందుతుందని, అలాగే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా ఎదిరించేలా సిద్ధమై సమాజంలో మార్పు కోసం తమవంతు సాకారంమదించాలన్నారు.



ప్రారంభమైన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి దూడల మల్లిఖార్జునస్వామి దేవాలయంలో శనివారం నుండి ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయని ఆలయ కమిటీ బెల్లం రాధిక రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామదేవతల పూజలు, గ్రామోత్సవం శిలా మూర్తుల అభిషేకం తదితర కార్యక్రమాలను స్థానిక ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నుండి మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు కూడా భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

దేశాలు దాటి ఒక్కటైన ప్రేమ

అమెరికా అబ్బాయి.. కాశిబుగ్గ అమ్మాయి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అమెరికాకు ఉన్నత చదువుల కోసం వెళ్లిన వరంగల్ అమ్మాయికి అక్కడి అబ్బాయి పరిచయమయ్యాడు ఇద్దరు ఒకే కాలేజీలో చదవడంతో వారి మధ్య స్నేహం చిగురించి ప్రేమకు దారి తీసింది. వారి ప్రేమ విష యం పెద్దలకు తెలు పడంతో వారు కూడా పెద్ద మనసుతో అంగీ కరించారు. వరంగల్ నగరంలోని కాశి బుగ్గ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ దూపం సంపత్-పద్మ దంపతుల రెండో



కూతురు సుప్రియ ఐదేండ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికాలోని ఇండియానాకు వెళ్లింది. అక్కడే తనతో పాటు చదువుతున్న గ్రాండ్ అనే వ్యక్తితో సుప్రియకు స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. వీరి వివాహానికి ఇరువర్గాల తల్లిదండ్రులు కూడా ఒప్పుకున్నారు. దీంతో నేడు (ఆదివారం) వరంగల్ నగరంలోని కీర్తిగార్డెన్‌లో వీరి వివాహం జరుగుతుంది.

ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నేడు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి, బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ మాట్లాడి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,ఎస్సీ, ఎస్టీ, బీసీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని బదిలీ చేయాలని..

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా గత 20ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారని, ఆయనను అధికారులు వెంటనే ప్రభుత్వం బదిలీ చేయాలని జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీని బదిలీ చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాగా ఉన్నప్పటి నుండి నేటి వరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా కొన సాగుతున్నారని, ఇప్పటికీ ప్రభుత్వం బదిలీ కాలేదన్నారు. ఒకే చోట 20ఏండ్లుఉండి విధులు నిర్వహిస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వహిస్తున్న అధికారిని వెంటనే బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం అందించిన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, సురేష్ పలువురు పాల్గొన్నారు.



మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- అధికారులకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ విజ్ఞప్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మార్కెట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంతో శనివారం హైదరాబాదులో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ మార్కెటింగ్ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ డీఎంఓ సురేఖ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ప్రతి సీజన్‌లో రైతు సరుకుల రాకతో మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాల కొరతతో రైతులు వ్యాపారులు, గుమస్తాలు దాడువాయిలు హమాలీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఇంటర్నెట్ వైఫై సరఫరాలో తరచూ ఆటంకాలు ఏర్పడడం వల్ల బ్లూటూత్ నెట్వర్క్ పని చేయక సరుకుల తూకంలో ఆలస్యం ఏర్పడుతుందన్నారు. రైతుల సరుకులు నిలువ చేసిన ప్రదేశాలలో వీధి దీపాలు లేవని సీసీ కెమెరాలు పని చేయకపోవడం వలన దొంగతనాలు జరుగుతున్నాయని, యార్డుల్లో సరైన క్లీనింగ్ లేకపోవడం వల్ల మిర్చి ఘాటు దుమ్ము ధూళి వల్ల ఊపిరి ఆడక శ్వాసకోశ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. మార్కెట్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరికరాలు ఔషధాలు సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డు చుట్టుపక్కల విస్తరించి ఉన్న మిర్చి కల్లాలు పౌడర్ పరిశ్రమలు కాటన్ జిన్నింగ్ ఆయిల్ కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలకు



రైతుల సరుకుల రవాణాకు రోడ్డు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల సాగుకు అవగాహన సదస్సులు సరుకులు ఎగుమతి కోసం పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు మొదలగు విషయాలపై సదస్సులు నిర్వహించడానికి మార్కెట్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ నిర్మాణానికి 35 ఎంటల భూమికి నామమాత్రపు ధర నిర్ణయించి కార్యాలయ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలన్నారు. మార్కెట్ యార్డులలో రైతు సరుకుల దొంగతనాలు జరుగుతున్నందున ప్రస్తుత సెక్యూరిటీ ఏజెన్సీ తొలగించి వారి స్థానంలో కొత్త ఏజెన్సీలను సత్వరమే నియమించాలన్నారు. తమ వినతులపై మార్కెట్ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కటకం పెంటయ్య, అల్లే సంపత్, కైలాస హరినాథ్, వెల్ది చక్రధర్, లింగారెడ్డి, నాగభూషణం, కంచ సదానందం, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని, కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.వర్ధన్నపేట అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యతతో బహుజనులకు రాజ్యాధికారాన్ని తీసుకొచ్చిన గొప్ప నాయకుడు మాన్యశ్రీ కాన్షీరాం అన్నారు. ఆయన ఆశయంతో బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, టీ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా జక్కి శ్రీకాంత్

కాన్షీరాం జయంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జాతీయ అవార్డు గ్రహీత



జక్కి శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు కమిటీ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. కన్వీనర్‌గా జక్కి శ్రీకాంత్ ఎన్నిక కాగా కన్వీనర్‌లుగా కంజర్ల మహేష్, వల్లందాస్ కుమార్, మరుపట్ల అంజయ్య, వివేకానంద, చెన్నయ్య, ఎల్లయ్య రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు గ్రామాల్లో మహనీయుల జీవిత చరిత్రలపై అవగాహన పెంపొందించేలా, ముందుకు వెళ్లాలని కమిటీ తీర్మానించిందని కమిటీ కన్వీనర్ జక్కి శ్రీకాంత్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన ధోనికెన ఐలమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పర్వతగిరి సొసైటీ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్‌రావు, దేవస్థాన డైరెక్టర్లు దారం పూర్ణచందర్, బొట్ల వీరస్వామి, ముఖ్య నాయకులు పిన్నింటి సునీల్‌రావు, రంగు జనార్దన్, వంగ సాయికృష్ణ, కొమ్ము రమేష్, చిరుకొండ వెంకన్న, పాపారావు, మంగ్యానాయక్, బొట్ల వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మండలంలోని జమాల్‌పురంకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా హరీష్ అమ్మమ్మ మాంకాళి శాంతమ్మ కొంకపాక గ్రామంలో అకాల మరణం



చెందగా వారి కుటుంబాన్ని జమాల్‌పురం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా రాములు, జిల్లా రాజబాబు, జిల్లా అశోక్, జిల్లా రాజు, జిల్లా సారంగం, లాదర్ల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జీవిత నైపుణ్యాలు అలవర్చుకోవాలి

జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులు జీవిత నైపుణ్యాలను అలవర్చుకోవాలని వరంగల్ జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి అన్నారు. వరంగల్ పట్టణంలోని క్రిష్ణ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ సందీప్‌కుమార్ అధ్యక్షత వహించగా వరంగల్ జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవాణి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆత్మసాక్షాత్కారం, సహానుభూతి, సమస్యల పరిష్కారం, ప్రభావవంతమైన ఆలోచన, సృజనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ నేషనల్ యూత్ అవార్డు గ్రహీత మాం డల పరశురాములు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వం, విద్యా ర్థుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవ డానికి



పట్టుదల, నైపుణ్యాలు, క్రమశిక్షణ కీలకమైనవనివివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్నా వెంకటేశ్వర్లు, జోగయ్య రాజేష్, చింతం నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి

30శాతం నిధులు కేటాయించాలి

- ఏఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హాకిమ్ నవీద్

నవతెలంగాణ కాశిబుగ్గ

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అఖిల భారత స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర కన్వీనర్ హాకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన ఏఐఎస్బి సమావేశంలో హాకీమ్ నవీద్ మాట్లాడుతూ ఈనెల 19న రాష్ట్ర అ సెంబ్లీలో ప్రవేశపెట్టనున్న 2025- 26 రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న రూ. 4వేల కోట్ల పైచీలుకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పరీక్షలంటే ఆందోళనకు గురికావద్దు

ఎంపీడీఓ శంకర్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఆందోళనకు, ఒత్తిడికి గురి కావద్దని పర్వతగిరి మండల పరిషత్ అధికారి (ఎంపీడిఓ) మాలోత్ శంకర్ నాయక్ సూచించారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి ఆదర్శ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు శనివారం ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీశైలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు రాజప్రభు, కళ్యాణ్‌కుమార్ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈసి కె. రాజు, స్టాఫ్ గారే జయారాజ్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ, చౌటపల్లి, కొంకపాక ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం జయహో ఫౌండేషన్ చింత నెక్కొండ వారి ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల ఎంఈఓ గాయపులింగారెడ్డి హాజరై విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జయహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు అకినేపల్లి సతీష్‌కుమార్, పర్వతగిరి పీఆర్‌టీయు మండల అధ్యక్షులు భూక్య రాములు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావుతో పాటు, కొంకపాక కాంప్లెక్స్ హెచ్ఎం బిక్షపతి, చౌటపల్లి హెచ్ఎం ఆచార్య ప్రద్యుమ్న, చింత నెక్కొండ ప్రధానోపాధ్యాయులు, అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామసభలతోనే సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామసభలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి టి.వెంకటస్వామి అన్నారు.గ్రామంలో శనివారం గ్రామసభను నిర్వహించారు. ఈ క్రమంలో చింత నెక్కొండ గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా మోటార్స్, చేతి పంపుల మరమ్మతులు చేయించాలని, గ్రామంలో వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ పనులు సక్రమంగా జరగడానికి గ్రామపంచాయతీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది మల్టీ పర్పస్ వర్కర్ తాళ్ల ప్రభాకర్ అకాల మరణం చెందగా ఆయన స్థానంలో కుటుంబ సభ్యులు అయినా తాళ్ల కొమురమ్మని జీపీ సిబ్బందిగా గ్రామసభ ద్వారా నియమించినట్లు చెప్పారు.ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ బండి అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



ఆర్ఎంఓను కలిసిన ఉద్యమ నేతలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లోని సీకేఎం ప్రసూతి ఆసుపత్రికి నూతనంగా ఆర్ఎంఓగా మురళి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్ పీఎస్ వరంగల్ తొలితరం ఉద్యమ నేతల ఆధ్వర్యంలో ఆర్ఎంఓ మురళికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమ నేతలు పోలేపాక యాదిగిరి ప్రసాద్, గద్దల కుమారస్వామి (జి.కె), ఈర్ల కుమార్, జన్ను యోబు, నమ్మిండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శనివారం మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కేసిఆర్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య పసుల హరికుమార్, బొట్ల కిష్టయ్య, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, చిన్నపిల్లి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



ఉజ్వల భవిష్యత్తుకు విజ్ఞానం, జీవన నైపుణ్యాలతో తోడ్పాటు

నవతెలంగాణ-కాశిబుగ్గ

పాఠశాల విద్యార్థులలో మానసిక స్థితిని పెంచడానికి నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని శనివారం కాశిబుగ్గలోని నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా, మండల అధికారులు, రిటైర్డ్ అధికారులు కే మల్లారెడ్డి, పి సుధాకర్, పరుశరాములు, రత్నం జనార్ధన్, వెంకటయ్య, తదితరులు మాట్లాడుతూ ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలోని 13మండలాలలో 65హై స్కూల్‌లలో 'స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను సులభంగా పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 10జీవన నైపుణ్యాలను జారీ చేసిందన్నారు. ప్రపంచ పౌరునిగా ఎదగడానికి మనల్ని మనం తీర్చిదిద్దుకోవడానికి ఈ జీవన నైపుణ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి అధికారులు రమేష్, భాస్కర్‌రావు, నరేంద్రరావు, లింగయ్య, ఈశ్వరమూర్తి, సల్మాన్, సత్యనారాయణ, కుమారస్వామి, శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

ప్రేమ విఫలంకావడంతో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెక్కొండలో జరిగింది. నెక్కొండకు చెందిన సదువాల అరుణ్ (27)ఓ అమ్మాయి ప్రేమించగా తిరస్కరించడంతో పాటు మనస్థాపం చెందిన యువకుడు ఈ నెల 3న ఇంట్లో గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు మృతుడి అక్క ప్రియదర్శిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

నవతెలంగాణ 8
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

గురువుల స్ఫూర్తితో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగి...

గురువులకు 2001-02 ఎస్ఎస్‌సి బ్యాచ్ ఘనసన్మానం




నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సముద్రాల సోమనసయ్య, శిరం శెట్టి శ్రీధర్, సోన్నాయిల రాజ్ కుమార్, గురువుల స్ఫూర్తితో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందడం జరిగింది. పేద కుటుంబ, వ్యవసాయ కుటుంబ ంలో జన్మించిన విద్యార్థులు, ఉన్నంత చదువులు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకుంటూ ఉన్నంత విద్యలను పిహెచ్డి వరకు చదవడం జరిగింది. ఇటీవల కాలంలో నిర్వహించిన, డీఎస్సీ, గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించడం జరిగింది. ఈ ముగ్గురు విద్యార్థులు జాఫర గడ్ గ్రామానికి చెందిన సముద్రాల సోమనరసయ్య, హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ని కడిపికొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో పీటీగా ఉద్యోగం చేయడం జరుగుతుంది. జఫర్‌గడ్ గ్రామానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్ డీఎస్సీ లో పీటీగా ఉద్యోగం పొంది. మండలంలో తమ్మడపల్లి (జి) గ్రామంలో పీటీగా ఉద్యోగం చేస్తున్నారు. మండలంలో ని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన సోన్నాయేలా రాజ్ కుమార్ జనగామ జిల్లా కొడకండ్ల మండలం పెద్దబ్బాయి తండాల ఉద్యోగం చేస్తున్నాడు. కార్పొరేట్ పాఠశాలలో కాదు, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగాలు సాధించవచ్చు అని పూర్వ విద్యార్థులు నిరూపించారు.

గురువులను సన్మానించిన శిష్యులు

జఫర్ గడ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో(1997-98 - 2001-02) 6నుండి 10వ తరగతి చదివి ఉపాధ్యాయ కొలువులు పొందిన ముగ్గురు తమకు పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువలు, మెమోంటోలతో సత్కరించారు. జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్,సముద్రాల సోమనర్సయ్య, తమ్మడపల్లి -జి గ్రామానికీ చెందిన సొన్నాయిల రాజ్‌కుమార్ జఫర్‌గడ్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించారు. 2024 డీయస్సీలో ఈ ఇద్దరు ఉపాధ్యాయులుగా ఎంపికై జనగాం జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు ఎంపికై గురుకుల పాఠశాల పనిచేస్తున్నాడు. తమ విద్యాభ్యాసానికి పటిష్టమైన పునాది వేసిన పాఠశాల స్థాయి గురువులను కలిసి ఘనంగా సన్మానించారు. బలమైన విద్యాపునాదులు ప్రాథమిక, హైస్కూల్ స్థాయిలో పడుతాయని, విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఇష్టపడి చదివిన వారే జీవితంలో రాణించగలుగుతారని అప్పటి గురువులు పర్వీజ్, ఇంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రకిషోర్, ఎస్‌వి.రమణాచారి, బరిగెల దేవయ్య సిరాజుద్దీన్, వెంకటాచారి గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

కాన్షీరాం జయంతి వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీఎస్పీ వ్యవస్థాపకులు, దివంగత మాన్యవార్ కాన్షీరాం జయంతి వేడుకలు నియోజక వర్గ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ మండల అధ్యక్షులు నారబోయిన రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా బీఎస్పీ నియోజక వర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ పాల్గొని బీఎస్పీ, బహుజన ప్రజా సంఘాల నాయకులతో కలిసికాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనులంతా ఏకమవడంతోనే రాజ్యాధికారం వస్తుందని తెలిపిన మహోన్నత వ్యక్తి కాన్షీరాంఅని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కనపల్లి వెంకటేశ్వర్లు, చాడ ఏలీయా, గుర్రం నవీన్, గుండె నాగరాజు, చెరుపల్లి అశోక్, చక్రవర్తి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని నీర్మాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ తాత దాసగాని ఇస్తారిగౌడ్ జ్ఞాపకార్థం ప్యాడ్లు,పెన్నులు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలను భయంతో కాదు భాద్యతతో రాయండి తప్పకుండా విజయం మీదే అని,మీరు ఉన్నతంగా ఎదగాలని,బాగా చదివి పరీక్షలు రాసి 10/10 జిపిఏ ఉత్తీర్ణత సాధించాలని,తాను చదివిన స్కూల్ లో విద్యార్థులకు ఉపయోగమయ్యే విధంగా ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,ఉన్నతంగా ఎదగాలంటే మీకోసం ఎదురుచూసేలా మీ విజయం ఉండాలని, పదవ తరగతి విద్యర్థులందరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో దాసగాని లక్ష్మి,సింగరపు రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పి.సజ్జన్ రావు,ఆర్. సురేష్ బాబు,సిహెచ్.రాధిక, బి. రామ్మోహన్, కే.గీత, శద కీర్తి, బి.విద్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పించన్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని కుందారం గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ జక్కుల రాములు అధ్యక్షతన శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ పార్టీ లింగాల గణపురం మండల కార్యదర్శి రావుల సదానందం హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలైనా గీత నేత చేనేత వృద్ధుల ఒంటరి మహిళలకు కొత్తగా అర్హులైన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వలేదు ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలో కొచ్చి సంవత్సరం దాటిపోయిన కూడా ఇవ్వలేదు ఎప్పుడైనా అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీగా ధంద్రాకులసిద్దులు, జాయింట్ సెక్రెటరీగా జక్కుల నరసింహులు,ఈ సమావేశంలో మాదరబోయిన గట్టయ్య, బి. శ్రీనివాస్, పి.ఉప్పలయ్య చాడ మల్లయ్య, జి.రాములు, పి.మల్లయ్య ఎం.భాస్కర్, పి.కుమార్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

ఇటుకల తయారీ కంపెనీని తరలించాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

అధికారులు కాసుల కక్కుర్తితో అనుమతులు ఇచ్చి తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండలంలోని చంద్రుతండా పంచాయితీ పరిధి మాన్ సింగ్ తండాకు చెందిన భూక్య స్వరూప, విజయ్ ఆరోపిస్తున్నారు. నెల రోజుల క్రితం తమ ఇంటి పక్కన సిమెంట్ ఇటుక తయారీ కేంద్రం ఏర్పాటు చేశారని, తమకు ఇబ్బంది కలుగుతుందని పలుమార్లు విన్నవించిన సంబంధిత అధికారులు పట్టించుకోకుండా అనుమతి ఇచ్చారని వాపోయారు. నిత్యం బట్టీ యంత్రాల చప్పుడుతో ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. గ్రానైట్ డస్ట్, డంగు సున్నం ద్వారా వచ్చే దుమ్ము, ధూళి తమ ఇంట్లోకి ప్రవేశిస్తుండడంతో ఇంట్లో వస్తువులు దుమ్ముతో ఎండిపోతున్నాయని, కనీసం భోజనం చేద్దామన్న ఆహార పదార్థాలపైతరచూదుమ్ము పడుతుందని తద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

తమకు ఇబ్బంది కలగకుండా దుమ్ము ఇటువైపు పడకుండా ఏర్పాట్లు చేసుకోమని ఇటుక తయారీ యజమానులకు చెబితే బెదిరింపులకు గురి చేస్తూ, అవహేళన చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, లేదంటే కలెక్టర్ దష్టికి తీసుకెళ్తామని అన్నారు.

ఆలయానికి ఢమరుకం, హుండీ బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వల్మిడి గ్రామానికి చెందిన బొబ్బల రత్నయ్య పద్మ, బొబ్బల పరుశరాములు, బొబ్బల వెంకటేశులు 40 వేల విలువచేసే హుండీని, బొబ్బల రామస్వామి సత్తమ్మ ల జ్ఞాపకార్థం బొబ్బల రంగయ్య, గుబ్బల సత్తయ్య, బొబ్బల నర్సయ్య లు 20వేల విలువచేసే డమరుకంను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఆలయ అభివద్ధిలో భాగస్వాములు అవుతామని తెలిపారు. 60 వేల విలువచేసే హుండీ, డమరుకాన్ని దాతలు ఆలయాన్ని బహుకరించడం పట్ల ఆలయ ఇన్చార్జి ఈవో సల్వాది మోహన్ బాబు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్, అర్చకులు చక్రవర్తుల సుందరాచార్యులు, సిబ్బంది నవీన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

16 ఏళ్లు... ఐదుగురు ముఖ్యమంత్రులు...

పూర్తికాని పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు





ఆవిరి అవుతున్న రైతన్నల ఆశలు

రిజర్వాయర్ల పనులు 30శాతమే

సీఎం నోట పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ల ప్రకటన వచ్చేనా ?

పనులపూర్తికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ప్రాంత రైతాంగానికి గోదావరి జలాలతో సాగునీరు అందించి పాలకుర్తి ప్రాంతాన్ని సస్యమలం చేసి కరువును నివారించేందుకు చర్యలు చేపట్టేందుకు 2009 ఫిబ్రవరి 27న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్యాకేజీ 6 లో పాలకుర్తి చెరువుగట్టు సమీపంలో పునాదిరాయి వేసి శంకుస్థాపన చేశారు. రిజర్వాయర్ల నిర్మాణానికి పునాదిరాయి వేసి 16 ఏళ్ల గడవడంతో పాటు ఐదుగురు ముఖ్యమంత్రులు ఎన్నికయ్యారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తయితే 32, 680 ఎకరాలకు సాగునీరు అందుతుంది. 16 ఏళ్లగా రిజర్వాయర్ పనులు పూర్తి కాకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. 2009లో జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల ను ఏర్పాటు చేసేందుకు అప్పటి వైయస్సార్ ప్రభుత్వం గుండు గుత్తాగా కాంట్రాక్టర్లకు టెండర్లను అప్పగించింది. రిజర్వాయర్ల నిర్మాణం కోసం పునాదిరాయివేసిన ఆరు సంవత్సరాలుగా పాలకులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా రిజర్వాయర్ల నిర్మాణ పనులు అర్ధం పట్టాయి. రిజర్వాయర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు రీ డిజైన్ పేరుతో కొత్త ఎస్టిమేట్లను తయారు చేసి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా టెండర్లను ఆహ్వానించారు. పాలకుర్తి రిజర్వాయర్ కట్ట కిలోమీటర్ల పొడవు కాగా, చెన్నూరు రిజర్వాయర్ కట్ట 3.4 కిలోమీటర్లు. ప్యాకేజీ 6 లో స్టేషన్ ఘన్పూర్ మండలం నష్కల్ రిజర్వాయర్ తో పాటు పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు ఉన్నాయి.

నష్కల్‌తో పాటు పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల మైనర్ కాలువల తవ్వకానికి భూసేకరణ జరిగిన సుమారు 250 కోట్లు రైతులకు పరిహారం చెల్లించలేదు. 16 ఏళ్లలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొనిజేటి రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా మారడంతో పాటు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా కొనసాగుతున్నారు. పదహారేళ్లలో రిజర్వాయర్ పనులు 30శాతం పూర్తి కాకపోవడంతో రిజర్వాయర్ పనులు పూర్తయ్యేది ఎన్నడో అని రైతులు ఎదురుచూస్తున్నారు. రిజర్వాయర్ పనులు పూర్తి కాకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. పదేళ్ల పాలనలో 15శాతం, 15 నెలల పాలనలో 15% రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయని తెలిసింది.

నష్కల్ రిజర్వాయర్ తో పాటు పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు రీడ్ డిజైన్ పేరుతో 250 కోట్ల నిధులను మంజూరు చేయించుకుని రిజర్వాయర్ పనులను పూర్తి చేసి రైతులకు గోదావరి జలాలను అందించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్టేషన్ ఘన్ఫ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు ప్రత్యేక దష్టి కేంద్రీకరించారని సమాచారం. రీ డిజైన్ లో 250 కోట్ల నిధులను మంజూరు చేస్తే రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలతో కూడిన పురోగతి సాధ్యమవుతుందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. 2009లో అంచనాలకు మించి రిజర్వాయర్ నిర్మాణ పనులు ఉండడంతో రీ డిజైన్ లో రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, పాలకులు ప్రత్యేక దష్టి పెట్టారు. పాలకుర్తి రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులు నామమాత్రంగా ఉండడంతో పాటు తూము నిర్మాణ పనులు నామమాత్రంగానే కొనసాగుతూ అర్థాంతరంగా నిలిచిపోయాయి. చెన్నూరు రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంతో పాటు రిజర్వాయర్ నుండి సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన తూములు అసంతృప్తిగా ఉన్నాయి.

పాలకుర్తి రిజర్వాయర్ కట్టను తీసివేయడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బావుల్లో సాగునీరులేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రజా పాలనలో స్టేషన్ ఘన్పూర్ లో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు సీఎం హాజరు కావడంతో పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ల పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు నిధులు మంజూరు చేస్తానని సీఎం నోట ప్రకటన వెలువడుతుందని పాలకుర్తి, చెన్నూరు ప్రాంత రైతులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల నిర్మాణాలకు పునాదిరాయి వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రిజర్వాయర్ పనులను పూర్తి చేసి గోదావరి జలాలు అందించేందుకు సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

రీ డిజైన్ కు నిధులు మంజూరైన వెంటనే పనుల్లో పురోగతి : నీటిపారుదల శాఖ డి ఈ శ్రీకాంత్ శర్మ

నష్కల్ రిజర్వాయర్ తో పాటు పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లకు రీడ్ డిజైన్ కొరకు నిధులు మంజూరైన వెంటనే రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో పురోగతి ఊపందుకుంటుంది. ఉపకాల్వలకు భూ సకరణ జరిగిందని ప్యాకేజీ 6 లో 250 కోట్లు బకాయిలు ఉన్నాయి. రిజర్వాయర్ల నిర్మాణాలకు రివైజ్ ఎస్టిమేట్ 250 కోట్ల నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం. రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయిస్తే రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచుతాం.

రిజర్వాయర్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



ప్యాకేజీ 6 లో పెండింగ్ లో ఉన్న పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణ పనులతో పాటు రైతులకు సాగునీరు అందించేందుకు ఉపకాలువలను తవ్వించి రైతుల పంటలకు సాగునీరు అందిస్తాం. రిజర్వాయర్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేస్తుంది. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లకు నిధులు కేటాయించి పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు ప్రత్యేక దష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతా. పాలకుర్తి, చెన్నూరు ప్రాంత రైతులకు గోదావరి జలాలపై ఆధారపడుతారు. ఈ ప్రాంత రైతులకు రిజర్వాయర్లే పెద్దదిక్కు. ఎట్టి పరిస్థితుల్లో రిజర్వాయర్లను పూర్తి చేసి భూగర్భ జలాలను పెంచుతామన్నారు. భూసేకరణ కోసం పెండింగ్ బిల్లులను చెల్లించి యుద్ధ ప్రాతిపదికన రిజర్వాయర్ పనులను ప్రారంభించి పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతాం. పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డితో ప్రకటన చేయిస్తా.

రామచంద్రం మరణం పాలకుర్తికి తీరనిలోటు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

రామచంద్రం మరణం పాలకుర్తి తో పాటు పేద ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రెడ్డి గార్డెన్ లో పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం సంతాప సభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ మాజీ ఎంపీ ధారావత్ రవీంద్ర నాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రయ్యతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రామచంద్రం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి పట్టణ అభివద్ధిలో రామచంద్రం కషి మరువలేనిది అన్నారు. 20 సంవత్సరాలు సర్పంచుగా పాలకుర్తి ప్రజలకు సేవలు అందించాలని గుర్తు చేశారు. ముందస్తు ప్రణాళికతో పాలకుర్తిలో నాలుగు వైపులా రోడ్లను 100 ఫీట్ల వెడల్పుతో అభివద్ధి చేశారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు రామచంద్రం ఐలమ్మ పోరుబాటలోనే పయనించాడని తెలిపారు. ఐలమ్మ పోరాటపటి మను భావితరాలకు అందించేందుకు రామచంద్రం విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో గల కోటి మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా రామచంద్రం కోడలు ఐలమ్మ వారసురాలును నియమించారని తెలిపారు. ఐలమ్మ పోరాటం చేసిన పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం అదృష్టం అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో 2023 ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని అన్నారు. పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి తప్ప, పార్టీని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తే సహించేది లేదని పరోక్షంగా పార్టీ వ్యతిరేకులకు హెచ్చరికలు జారీ చేశారు. నాలో పోరాట తత్వం ఉందని ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని స్కాన్ చేస్తానని, సరైన సమయంలోనే సమాధానం చెబుతానని హెచ్చరించారు. కలిసి ఉంటేనే ఆదర్శంగా ఉంటారని, ఐలమ్మను ఆదర్శంగా తీసుకున్నప్పుడే శత్రువులను ఎదిరించవచ్చని సూచించారు. ఐలమ్మ అంటేనే ధైర్యం అని, ఐలమ్మ మనవడి సంతాప సభలో పాల్గొనడం బాధాకరమన్నారు. రాజకీయాల్లో ప్రోత్సహించాలి తప్ప, అణగదొక్కేందుకు కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కార్యకర్తల కోసమే వచ్చానని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, దానికి ఉదాహరణ రామచంద్రం కుటుంబమేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, గద్దం యాక సోమయ్య, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, రామచంద్రం కుటుంబ సభ్యులు చిట్యాల సంపత్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య లు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాస్తారోకో

నవతెలంగాణ-దేవరుప్పుల



ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటలకు సకాలంలో నీళ్ల అందక వరి పంట పొలాలు ఎండిపోవడంతో రైతన్నలు కన్నీరుగా విలపించారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో వివిధ డిమాండ్లను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంతమంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి 50వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందన్నారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రైతుల పంటలకు నీరు అందించాలని, కరెంటు నిరంతరం అంతరాయం లేకుండా చూడాలని,రిజర్వాయర్ నుండి నీటిని చెరువులు కుంటలు నింపితే రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని రైతు భరోసా సాగు చేస్తున్న భూములకు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ 2014 నుండి 2023 లోపు రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ల నుండి నీరును అందించి రైతుల పంటలు ఎండిపోకుండా చూడాలని లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి,రెడ్డి రాజుల నారాయణ, చింత మైసయ్య, సాలయ్య, దూసగాని సుమ, యాకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్మెట్ట



మండలంలోని మచ్చుపహడ్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు కోటోజు బాలలక్ష్మి మరణించగా రాష్ట్ర ఓబిసి సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్యగౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల రూ ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లిగౌడ్, చేవుల పర్శరాములు యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జడల రమేష్ గౌడ్, మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ బుర్రరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి అంజయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్
- సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో గ్రామాల అభివద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శనివారం జనగామ మండలంలోని చిటకోడూరు, గానుగుపహాడ్ గ్రామాలలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన నూతన సిసి రోడ్డు పనులకు మార్కెట్ కమిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటొకటిగా అమలు చేస్తూ రాష్ట్ర అభివద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. గ్రామాలు దేశాభివద్ధికి పట్టుకొమ్మలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,సేవాదళ్ నాయకులు శేఖర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, గానుగు పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కర యాదగిరి, చిటకోడూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుడు వెంకటేష్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు బన్సీ నాయక్, నామాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్ణస్వామి, మల్లేశం, కుమార్ తుపాకుల రాములు,బబ్బురి సంతోష్,సింగరి ప్రశాంత్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ రవీందర్,మాజీ వార్డ్ మెంబర్లు గుర్రం రాజు, యాసీన్,సిద్దులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నిఖిల్, బనుక ప్రభాకర్, కడకంటి కరుణాకర్,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్,అరవింద్ గ్రామ సీనియర్ నాయకులు,రెడ్డబోయిన నరసయ్య,బండ సిద్ధప్ప, బబ్బూరి సత్తయ్య,మారబోయిన కమలాకర్, మారబోయిన రాములు,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటూనే, అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. శాసనసభ నుండి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ విధిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలను నిరసిస్తూ శనివారం నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని శాసనసభ నుండి సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు. వచ్చే స్థానికసంస్థల్లో ప్రజలు కర్రు కాల్చివాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
ఆదివారం మార్చి 16, 2025
www.navatelangana.com

బహుజన రాజ్యం బిఎస్పి తోనే సాధ్యం

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మహనీయులు కలలుగన్న బహుజన రాజ్యం బీఎస్పీ పార్టీతోనే సుసాధ్యం అవుతుందని బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్న బిక్షపతి గౌడ్ తెలిపారు.శనివారం బి ఎస్ పి పార్టీ స్థాపకులు మాన్యవర్ కాన్సిరాం 91వ జయంతి సందర్భంగా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యం లో కాన్సిరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారూ.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ...భారతదేశ బహుజనుల రాజ్యాధికారకాంక్ష సాధకుడు పీడిత బలహీనవర్గాలకు భారతదేశాన్ని పాలించే శక్తులుగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయ జ్ఞానాన్ని నేర్పి భారతదేశంలో మహనీయులు కలలుగన్న బహుజనుల రాజ్యాన్ని రాష్ట్రంలో తీసుకొస్తామని,పార్టీ నిర్మాణాన్ని గడపగడపకు తీసుకెళ్లి బలోపేతం చేస్తామని చెప్పారు.రాబోయే స్థానిక సంస్థ గత ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలకు పోటీ చేసి బహుజనుల బలాన్ని నిరూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్,భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్,భూపాలపల్లి మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సునీల్,శాయంపేట మండల అధ్యక్షులు కోగిల సుధాకర్,బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రాజేష్, బి రాజు, పాల్గొన్నారు.



వినియోగదారులకు హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయి

జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్

నవతెలంగాణ-భూపాలపల్లి

వినియోగదారులకు హక్కులతో పాటు భాద్యతలు కూడా ఉంటాయని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డీఓ నరేష్ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాణ్యమైన ఉత్పత్తులు, సరైన ధర, భద్రతా ప్రమాణాలు కలిగిన వస్తువులు పొందడం వినియోగదారుల హక్కు అని, వస్తువుల పట్ల అవగాహన కలిగి విక్రయాల్లో మోసాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు అనేక చట్టాలున్నప్పటికీ, ప్రజలు తమ హక్కులపై అప్రమత్తంగా ఉండాలని వారు వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు, నాణ్యమైన వస్తువులు, వస్తు తూకములో అక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే "స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన" అంశము మీద క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్, లీగల్ మెట్రాలజీ టెక్నికల్ అసిస్టెంట్ డి రాజగోపాల్, డీఈఓ కార్యాలయ ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లయ్య, డీలర్స్ అసోసియేషన్ నుండి రాధాకష్ణ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

ఎండుతున్న పంటలు..

పట్టించుకొని ప్రభుత్వ అధికారులు

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ

నవతెలంగాణ టేకుమట్ల

రాష్ట్రంలో సాగు నీరు లేక, భూగర్భ జలాలు అడగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయని, ఎండిపోతున్న పంటలు చూసి అన్నదాతలు నైరాష్యంలో ఉన్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ రైతులకు చెందిన వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు నీరు లేక రైతన్నలు గోస పడుతున్నారని, చలివాగు, మానేరు వాగులో నీరు లేక పొట్ట దశలో ఉన్న పంటపొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని, ఆరుగాలం కష్టపడి పని చేసిన రైతులు ప్రస్తుతం దిక్కు తోచని పరిస్థితి లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గజ్జి రాజయ్య, ఇచ్చంతుల రాజకుమార్, మోద ప్రభాకర్, పెద్దవేణి రమేష్, ఇప్పకాయల శ్రీనివాస్, కొమ్మేర రవీందర్, కొమురయ్య పాల్గొన్నారు.

ఇష్టంతో కష్టపడి విజయం సాధించాలి

యోగ గురువు రాఘవులు

నవతెలంగాణ-రేగొండ

విద్యార్థులు చిన్ననాటి నుండే ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ యోగా టీచర్ సూర రాఘవులు అన్నారు. శనివారం రేగొండ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని కష్ణకుమారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల దాత రిటైర్డ్ టీచర్ యోగా గురువు రాఘవులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి సర్టిఫికెట్ ఫైల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి మాట్లాడుతూ రాఘవులు ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేస్తున్నారని వారికి పాఠశాల పక్షాన కతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో దేవేందర్, సంధ్యారాణి, తదితరులున్నారు.

తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో ప్రజా సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండ లాలలో ప్రజావాణిఈ కార్యక్రమం నిర్వహణ, సంక్షేమ వసతి గహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దష్టి పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని సూ చించారు. వచ్చే సోమవారం నుండి ఉదయం 10.30 గంటల నుండి అన్ని మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలపై దరకాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ఎన్ని దంఖాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయో జిల్లా అధికారులు, తహసీల్దార్లు నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అధికారులు, మండల కేంద్రంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, హాజరు నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు. సెలవులు కొరకు ముందస్తు తన అనుమతి తీసుకోవాలని, తదుపరి ప్రజావాణికి హాజరయ్యే సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ముందస్తు లేకుండా గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారంలో కనీసం రెండు రోజులకు తగ్గకుండా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సంక్షేమ వసతి గహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లను తనిఖీ చేయాలని, తనిఖీ నివేదిక అందచేయాలని ఆదేశించారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చుదువుకోవాలి

తహశీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్‌రావు(మహా ముత్తారం)

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,వీడ్కోలు సమావేశంలో మహా ముత్తారం మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ అన్నారు మహ ముత్తారం మండలంలోని ములుగు పల్లె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు అందజేశారు. ఈ వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా సరైన ప్రణాళిక అమలుపరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కలలు కానీ వాటినీ నిజం చేసుకోవాలని కన్నవారి కలలు సాకారం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులుకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10 జిపిఏ సాధించి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళికతో చదివినట్లయితే విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువే ఆయుధమని ప్రతి ఒక్కరూ



పట్టుదలతో చదివి పదో తరగతిలో మంచి మార్కులు సాధిం చాలన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యా ర్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు అందజేశారు పదో తరగతి విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ములుగు పల్లె పాఠశాలలో చదువు కున్నామని పాఠశాలను వదిలి వెళ్లాలంటే బాధగా ఉందని అయినా కూడా తప్పక అనుకున్న రంగంలో విజయం సాధిస్తామని గ్రామానికి మంచి పేరు తెస్తామని తెలిపారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధ రాజయ్య ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్ కామిడి సతీష్‌రెడ్డి, సుంకు చంద్రకళ పెనుకుల యాదగిరి, గొంది సుధాకర్‌రెడ్డి పీఈటీ పి వెంకటెష్ ఆర్టు టీచర్ వేంకటేశ్వర్లు సంపంగి సదయ్య సిఆర్పి బాబురెడ్డి పాల్గొన్నారు.

డీఎస్పీ పార్టీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఘనంగా ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ వేడుకల తో పాటు మాన్యవర్ కాన్షీరామ్ 91 జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు శనివారం జయశంకర్ భూపాలపల్లి డి.ఎస్.పి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్షిరాం 91 వ జయంతి,ధర్మ సమాజ్ పార్టీ 2 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద కాన్సిరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ధర్మసమాజ్ పార్టీ రెండవ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శులు కండే రవి,మంద రమేష్,జిల్లా నాయకులు బొజ్జపల్లి ఎం జె ఎస్ కన్వీనర్ బోయిని జగన్ మహారాజ్, డి ఎస్ యు జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీకష్ణ , కాటారం మండల అధ్యక్షులు కోరాళ్ల శ్యామ్,ఘనపూర్ మండల కన్వీనర్ కుర్రి స్వామి,మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులుదూడపాక రాజు మాహముత్తారం మండల అధ్యక్షులు నరసింహ, భూపాలపల్లి మండల నాయకులు బండారి పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి తహసిల్దార్ కార్యా యంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని భూపాలపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి తహసిల్దార్ వి. శ్రీనివాసులు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సమస్యల పై ప్రజలు కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్‌కుమార్ పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చ కులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

అన్నారం కొమురం భీం కాలనీ దుబ్బగూడెంలో బోగిరి సమ్మయ్య భార్య సత్తక్క గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందింది. ఆదివారం జరిగే 5వరోజు పెద్దకర్మ కార్యక్రమానికి కొమురంభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్ 2020) గాను ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం ఖర్చులో 25% రాయితీతో క్రమబద్ధీకరించుట కొరకు ప్రభుత్వం ప్రజలకు అవకాశం కలిపించిందని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని త్వరితగతిన ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ కోరారు.ఇందులో భాగంగానే శనివారం మున్సిపల్ కార్యాలయంలో క్రమబద్ధీకరణ కోసం అప్లికేషన్ చేసిన దరఖాస్తుదారునికి మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ ఫైనల్ ప్రొసీడింగ్ అందించారు.